తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

## స్టేట్ రౌండప్

STATE ROUNDUP

మంగళవారం 29 -04-2025 పేజీ :-20

## మృతుడు హోంగార్డు కుటుంబానికి న్యాయం చేయాలి

- రోడ్డుపై బైఠాయించి బంధువుల నిరసన, ఆందోళన
- మృతుడు వెంకటేష్ కు న్యాయం చేసేదాకా కదిలేది లేదు
- ధర్నా ఉద్రిక్తతతో ఆందోళనకారుల్ని చేరుకున్న పోలీసులు
- పోలీసులు, ఆందోళన కారుల మధ్య నెలకొన్న ఉద్రిక్త పరిస్థితి
- న్యాయం  చేసేలా చర్యలు చేపడతామన్న పోలీసులు



8లో

## దేశంలో తీవ్రవాదాన్ని కూకటి వేళ్లతో పెకిలించాలి

- తీవ్రవాదుల దాడి హేయమైన చర్య
- భూ భారతి దేశానికే రోల్ మోడల్
- రైతులు, ప్రజలు భూ సమస్యలు పరిష్కరించేందుకే  భూ భారతి చట్టం
- అటవీ, దేవాదాయ, పర్యావరణ శాఖ మంత్రి కొండ సురేఖ



సంగారెడ్డి  , మార్చ్ 28  , ప్రజా జ్యోతి న్యూస్ ప్రతినిధి తెలంగాణ ప్రజా ప్రభుత్వం తీసుకొచ్చిన భూ భారతి దేశానికే రోల్ మోడల్ అని అటవీ, దేవాదాయ, పర్యావరణ శాఖ మంత్రి కొండ సురేఖ అన్నారు. సోమవారం హత్నూర మండలం లోని మంగపూర్ గ్రామం  లోని ప్రైవేటు ఫంక్షనల్లో భూభారతి అవగాహన సదస్సుకు , అటవీ,దేవాదాయ ధర్మాదాయ, పర్యావరణ శాఖ మంత్రి కొండా సురేఖ, మెదక్ ఎంపీ రఘు నందన్ రావు, పట్టభద్రుల ఎమ్మెల్సీ అంజిరెడ్డి, టీజీ ఐఐసి చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి, జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు లతో కలసి  పాల్గొన్నారు. దేశంలో తీవ్రవాదుల దాడికి నిరసనగా రెండు నిముషాల సమయం మౌనం పాటించారు. జ్యోతి ప్రజ్వలన చేసి భూ భారతి చట్టం

6లో



## మూడు వసంతాలు పూర్తి చేసుకున్న శ్రీ మహావేద హాస్పిటల్

- పేదల ఆరోగ్యం కోసమే ఉచిత వైద్య శిబిరం
- డాక్టర్.నరేన్ - డాక్టర్.పూర్ణిమ
- ఉచిత వైద్య షిబిరానికి విశేష స్పందన

**నాగర్ కర్నూల్, ఏప్రిల్ 28 ప్రజా జ్యోతి :** నాగర్ కర్నూల్ పట్టణ మరియు గ్రామీణ పేద ప్రజల ఆరోగ్యం కోసమే గత మూడేళ్లుగా ఉచిత వైద్య శిబిరాలను నిర్వహిస్తున్నట్లు శ్రీ మహావేద హాస్పిటల్ యజమానులు డాక్టర్.నరేన్-డాక్టర్ పూర్ణిమ లు అన్నారు.నాగర్ జిల్లా కేంద్రంలోని శ్రీ మహవేద హాస్పిటల్ ప్రారంభించి మూడు వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా సోమవారం పేద ప్రజల సహాయార్థం ఉచిత వైద్య శిబిరం నిర్వహించినట్లు డాక్టర్ నరేన్,డాక్టర్ పూర్ణిమ లు తెలిపారు.ఈ శిబిరంలో పెద్దలకు హైబిపి,మలేరియా,టైఫాయిడ్, కిడ్నీ,గ్యాస్ ట్రబుల్,కడుపు నొప్పి,డలేరియా, ఛాతినొప్పి,అస్తమా, నిమొనియ,తల నొప్పి, ఫీట్స్,రక్తహీనత/చిన్న పిల్లలకు జ్వరాలు డెంగు, మలేరియా,టైఫాయిడ్,నిమొనియా,అస్తమా, డలేరియా ఇతర పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందుల పంపిణితో పాటు ల్యాబ్ టెస్టులకు 50% డిస్కౌంట్ ఇవ్వడం జరిగింది.ముఖ్యంగా ఆరోగ్యం

2లో

## మద్యం సేవించి వాహనం నడిపితే కఠిన చర్యలు తప్పవు జాగ్రత్త...!

**సిర్గాపూర్ ఏప్రిల్ 28(ప్రజాజ్యోతి):** సంగారెడ్డి జిల్లా సిర్గాపూర్ మండల కేంద్రంలోని శివాజీ చౌక్ వద్ద ఎస్సై వెంకట్ రెడ్డి సోమవారం వాహనాల తనిఖీ నిర్వహించారు. మద్యం సేవించి వాహనాలు నడిపి పట్టు బడ్డ నలుగురిపై డ్రంకెన్ డ్రైవ్ కేసులు నమోదు చెయ్యడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్సై వెంకట్ రెడ్డి మాట్లాడుతూ...ఎవరైనా మద్యం సేవించి వాహనాలు నడిపి పట్టుబడితే జైలుకు పంపించడం జరుగుతుందని తస్మాత్ జాగ్రత్త అన్నారు. మద్యం సేవించడం వల్ల ఏదైనా ప్రమాదం జరిగిన మీకు లేదా ఎదుటి వారి కుటుంబం రోడ్డున పడుతుందన్నారు.

# ఉన్నత చదువులు చదివి ఉద్యోగాలు సాధించాలి

**-న్యాయ సేవా సంస్థ సెక్రటరీ నసీమ్ సుల్తానా**

**నాగర్ కర్నూల్, ఏప్రిల్ 28(ప్రజా జ్యోతి :** రాష్ట్ర హైకోర్టు ఆదేశానుసారం జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ నాగర్ కర్నూల్ సెక్రెటరీ నసీం సుల్తానా నాగర్కర్నూల్ పట్టణంలోని కొల్లాపూర్ క్రాస్ రోడ్ లో ఉన్న జ్ఞానేశ్వర వాత్సల్య మందిరం అనాధాశ్రమాన్ని సోమవారం సందర్శించి అక్కడ ఉన్న మౌలిక వసతులను పరిశీలించారు.ప్రతి చిన్నారితో వ్యక్తిగతంగా మాట్లాడి వారికి ఏమైనా సమస్యలు ఉన్నట్లయితే మా సంస్థ దృష్టికి తెస్తే పరిష్కరిస్తాం అన్నారు.పిల్లలతో పాటలు పాడించి ఉత్సాహపరిచి,పిల్లలు తమ యొక్క జీవిత లక్ష్యాన్ని ఎన్నుకుని మనం ఏదైతే లక్ష్యం అనుకున్నామో ఆ లక్ష్యం వైపు నడుస్తూ ప్రతిరోజు మన లక్ష్యాన్ని గుర్తు చేసుకుంటూ ఆ లక్ష్యాన్ని నెరవేర్చుకోవాలి అన్నారు.మనం ఎల్లప్పుడూ చదువు మీద శ్రద్ధ పెట్టి ఉన్నత చదువులు చదివి మంచి ఉద్యోగాలు సాధించుకోవాలి మన కాళ్లపైన మనం నిలబడితే ఆర్థికంగా మన స్వశక్తి తో మనం సంపాదించుకున్నట్లు అయితే మనకు ధైర్యం ఏర్పడుతుందన్నారు.




ఆత్మవిశ్వాసంతో చదివి ఈ ఆశ్రమానికి,సమాజానికి భవిష్యత్తులో మంచి పేరు తేవాలన్నారు.ఆశ్రమంలో మౌలిక వసతులు సంతృప్తికరంగా ఉన్నాయి ఆహ్లాదకర వాతావరణం ఉందని.ఆశ్రమ నిర్వాహకులను వసతులు కల్పిస్తున్నందుకు అభినందించారు.ఈ కార్యక్రమంలో చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ ఎం.మధుసూదన్ రావు,డిప్యూటీ చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ శ్రీరామ్ ఆర్య,అసిస్టెంట్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ పవన శేష సాయి, సంస్థ ఉద్యోగులు పాల్గొన్నారు.



## మూడు వసంతాలు పూర్తి చేసుకున్న శ్రీ మహావేద హాస్పిటల్

పట్ల గ్రామీణ పేద ప్రజలు నిర్లక్ష్యంగా, అజాగ్రత్తగా ఉంటారని వారికి అవగాహన కల్పించేదుకు గత మూడుదెండ్లుగా ఉచిత వైద్య శిబిరాలను నిర్వహిస్తున్నామని డాక్టర్.నరేన్ అన్నారు.పూర్ణిమ మాట్లాడుతూ రోజు మనం తీసుకునే ఆహారం,వాతావరణంలో వస్తున్న మార్పులు,ఇతర కాలుష్యాల వల్ల ప్రతి ఒక్కరు అనారోగ్యం బారిన పడుతున్నారని,ఆరోగ్యంపట్ల ప్రతిఒక్కరు శ్రద్ధ వహించి తరచూ వైద్య పరీక్షలు చేయించుకుని ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని అన్నారు.ఈ రోజు నిర్వహించిన ఉచిత వైద్య శిబిరంలో 150 పైచిలుకు పెద్దలకు,75 పై చిలుకు చిన్నారులకు పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులను పంపిణీ చేసినట్లు తెలిపారు.

## తక్షణమే సమస్యలను పరిష్కరించాలి

**శాంతి భద్రతల పరిరక్షణను ప్రధాన ధేంగా పెట్టుకోవాలి**

**మహబూబ్నగర్ జిల్లా ఎస్పీ డి. జానకి.**

**మహబూబ్నగర్ బ్యూరో ( ప్రజా జ్యోతి) :** ఏప్రిల్ 28 తక్షణమే సమస్యలను పరిష్కరించాలని శాంతి భద్రత పట్ల నిర్లక్ష్యం చేయవద్దని మహబూబ్నగర్ జిల్లా ఐపీఎస్ డి.జానకి అన్నారు. సోమవారం నాడు జిల్లా పోలీస్ కార్యాలయంలో ప్రజావాణి కార్యక్రమం క్రమబద్ధంగా నిర్వహించి వివిధ ప్రాంతాల నుండి ప్రజలు సుమారుగా 15 వరకు ఫిర్యాదులు ఇచ్చినట్లు వారు తెలిపారు. ఇట్టి ఫిర్యాదులను సంక్షిప్తంగా సమీక్షించి సంబంధిత ఎస్ఐలకు సీఐలకు ఫోన్లో మాట్లాడి తక్షణ చర్యలు తీసుకోవాలని ఆమె తెలిపారు. ప్రజలు భయపడకుండా ఎవరి మద్దతు లేకుండా స్వచ్ఛందంగా పోలీస్ సేవలను వినియోగించుకొని తమ సమస్యలను చట్టబద్ధంగా పరిష్కరించుకోవాలని ఆమె తెలిపారు. జిల్లా పోలీస్ శాఖ భద్రతల పరిరక్షణను ప్రధాన ధ్యేయంగా పెట్టుకొని ప్రజలకు మరింత సమీప అవ్వాలని వారు తెలిపారు. ప్రజలు పోలీసులపై పూర్తి నమ్మకం ఉంచుకోవాలని ఆమె అన్నారు. అదేవిధంగా అనుమానాస్పద వ్యక్తులు సంఘ వ్యతిరేక కార్యకలాపాలు గంజాయి విక్రయం లేదా రవాణా వంటి సంఘటనలు గమనించిన వెంటనే పోలీస్ స్టేషన్కు లేదా జిల్లా పోలీస్ కంట్రోల్ రూమ్ నంబర్ 8712659360 కి లేదా 100 నంబర్ కు సమాచారం ఇవ్వాలని ఆమె తెలిపారు. సమాచారం ఇచ్చే వారి వివరాలను పూర్తిగా గోప్యంగా ఉంచుతామని హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో జిల్లా పోలీస్ కార్యాలయానికి సిబ్బంది ఫిర్యాదుదారులు పాల్గొన్నారు.



## ఆశా వర్కర్ల సమస్యలను పరిష్కరించాలి

**-సీఐటీయూ ఆధ్వర్యంలో జిల్లా వైద్యాధికారికి వినతి**

**నాగర్ కర్నూల్, ఏప్రిల్ 28 ప్రజా జ్యోతి :** జిల్లాలో ఆశా వర్కర్లు ఎదుర్కొంటున్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరుతూ సిఐటియు ఆధ్వర్యంలో సోమవారం జిల్లా వైద్యాధికారి స్వరాజ్యలక్ష్మికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా నాయకులు పర్వతాలు మాట్లాడుతూ జిల్లాలో ఆశా వర్కర్లు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించడంలో అధికారులతో పాటు ప్రభుత్వం విఫలమైందని గతంలో ఆషా వర్కర్లకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేసి ఆశా వర్కర్ల సమస్యలను పరిష్కరించాలని వినతి పత్రంలో కోరారు.



## కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుల దశదినకర్మకు హాజరైన ఎమ్మెల్యే ఎన్ ఎం శ్రీనివాస్ రెడ్డి

**మహబూబ్నగర్ బ్యూరో (ప్రజా జ్యోతి) ఏప్రిల్ 28:** కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బుద్దారం సుధాకర్ రెడ్డి బావ స్వర్గీయ వెంకట్ రెడ్డి గారి దశదినకర్మకు హన్వాడ మండలం, గొండ్యాల గ్రామంలో హాజరై. ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి పాల్గొని, వెంకట్ రెడ్డి గారి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం వెంకట్ రెడ్డి కుటుంబ సభ్యులను, బుద్దారం సుధాకర్ రెడ్డిని ఎమ్మెల్యే పరామర్శించి ధైర్యం చెప్పారు. కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లు నర్సింహ్మారెడ్డి, మహబూబ్ నగర్ మాజీ మున్సిపల్ చైర్మన్ ఆనంద్ గౌడ్, హన్వాడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వి.మహేందర్, టంకర కృష్ణయ్య యాదవ్, నాయకులు రామకృష్ణ, వేంకటాద్రి, చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

## సోలో పెయింటింగ్ ఎగ్జిబిషన్ లో పాల్గొన్న ఎమ్మెల్యే రాజేష్ రెడ్డి

**నాగర్ కర్నూల్, ఏప్రిల్ 28 ప్రజా జ్యోతి :** హైదరాబాద్ లో కావూరి హిల్స్ చిత్రమయి స్టేట్ ఆర్ట్ గ్యాలరీ లో చిత్రకారుడు నరేందర్ రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సోలో పెయింటింగ్ ఎగ్జిబిషన్ను సోమవారం ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి ప్రారంభించారు. కార్యక్రమంలో నాగర్ కర్నూల్ ఎమ్మెల్యే కూచుకుళ్ల రాజేష్ రెడ్డి పాల్గొన్నారు.

## గణపతి ఆలయానికి సందర్శించిన ఇంచార్జ్ కలెక్టర్ విజయేంద్ర బోయి

**నాగర్ కర్నూల్ ఏప్రిల్ 28 (ప్రజా జ్యోతి ప్రతినిధి):** నాగర్ కర్నూల్ జిల్లా తిమ్మాజిపేట మండలం లో భూ భారతి చట్టం 2025 మండల స్థాయి అవగాహన కార్యక్రమంలో పాల్గొనడానికి వచ్చిన కలెక్టర్ విజయేంద్ర బోయి సోమవారం నేరుగా ఆవంచ గ్రామంలోని గ్రామంలోని గణపతి ఆలయాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఆలయ నిర్వాహకులు కలెక్టర్కు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా కలెక్టర్ విజయేంద్ర బోయ్ మాట్లాడుతూ చాలా గొప్పగా ఉన్న గణపతి ఆలయాన్ని సందర్శించినందుకు తన అదృష్టమన్నారు. అదేవిధంగా పిల్లలమర్రిలో చాలావరకు అవంచ విగ్రహాలు ఉన్నాయని తెలిపారు.

## పశు సంచారఅంబులెన్స్ సేవలను సద్వినియోగం చేసుకోవాలి

**ప్రాజెక్ట్ అధికారి భాగిష్ మిశ్రా**

**1962 అంబులెన్స్ ని ఆకస్మిక తనిఖీ**

**కల్వకుర్తి, ఏప్రిల్ 28 (ప్రజా జ్యోతి):** పశు సంచార వైద్య అంబులెన్స్ వెటర్నరీ సేవలను సద్వినియోగం చేసుకోవాలని 1962 ప్రాజెక్ట్ అధికారి భాగిష్ మిశ్రా అన్నారు. సోమవారం కల్వకుర్తి పట్టణంలోని వెటర్నరీ అంబులెన్స్ ని ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంబులెన్స్ లోని పరికరాల పనితీరును పరిశీలించారు పాడి రైతులు ఈ అంబులెన్స్ సేవలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. అంబులెన్స్ ని పరిశీలించి సిబ్బందిని అభినందించారు ఇలాగే అంబులెన్స్ నీటుగా ఉంచుకోవాలన్నారు. వారి వెంట నాగర్ కర్నూల్ కోఆర్డినేటర్ శ్రీనివాసులు, డాక్టర్ వివేక, పారవిట్ తేజశ్రీ, హెల్పర్ మల్లేష్ గౌడ్, సిబ్బంది ఉన్నారు.





## శ్రీ సరస్వతీ శిశు మందిర్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు సంస్కార సాధనా వర్గ వేసవి శిబర ప్రారంభోత్సవం .

కల్వీర్. 28. ఏప్రిల్ పజా జ్యోతి: సంగారెడ్డి జిల్లాలోని సరస్వతి మందిర్ లో వేసవి సెలవుల్లో విద్యార్థులకు ఆహ్లాదకరంగా ఆటలు భారతీయ కళాత్మక విషయాలు, భారతీయ సంస్కృతి సంప్రదాయాలు. భగవద్గీత శ్లోకాలు, నీతి పద్యాలు, యోగ, కరాటే చిత్రలేఖనం, యోగచాప్, కోలాటం, సంగీతం తదితర విషయాలు నేర్పాలనే సదుద్దేశంతో ఈ క్యాంప్ నిర్వహించతలపెట్టామని ప్రధాన ఆచార్యులు శ్రీ కె భూమయ్య గారు తెలిపారు. ఈ కార్యక్రమంలో పుస్తకార్ ఫౌండేషన్ వారి తరఫున చిన్నారులు నేర్చుకోవడానికి అనువుగా ఉండే గ్రంథాలయాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో శ్రీ సరస్వతి శిశు మందిర్ పూర్వాచార్యులు శ్రీ చంద్రశేఖర్ గారు ?8000 విలువ గల ఆట వస్తువులను విద్యార్థులకు అందజేశారు ఈ కార్యక్రమాన్ని పాఠశాల అధ్యక్షులు శ్రీ సాంబయ్య గారి నారాయణ గారు జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. కార్యక్రమంలో పాఠశాల కార్యదర్శి డాక్టర్ అర్థం చంద్రశేఖర్ గారు పాఠశాల సహకార దర్శి శ్రీ శివరాజ్ గారు కమిటీ సభ్యులు జ్ఞానేశ్వర్ గారు పాఠశాల పూర్వాచార్యులు చంద్రకాంత్, డాక్టర్ రాజయ్య ,శ్రీశైలం, గుండు శివకుమార్ పాఠశాల ఆచార్య బృందం పాల్గొన్నారు.

## మేడే ఉత్సవాలను జయప్రదం చేయండి

**.ఏ.ఐ.టీ.యూ.సీ జిల్లా నాయకులు ఆనంద్ .**

కల్వీర్. 28. ఏప్రిల్ ప్రజా జ్యోతి: సంగారెడ్డి జిల్లాలో నారాయణఖేడ్ నియోజకవర్గం సమావేశంలో ఏఐటీయూసీ జిల్లా నాయకులు ఎన్ ఆనంద్ మాట్లాడుతూ జిల్లావ్యాప్తంగా మేడే ఉత్సవాలను అన్ని నియోజకవర్గాల్లో నిర్వహించాలని పిలుపునిచ్చారు. మేడే కార్మిక దినోత్సవం సందర్భంగా ఏఐటీయూసీ ఆధ్వర్యంలో నారాయణఖేడ్ పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో వంట ఆర్పు నిర్వహిస్తున్నట్లు ఒక ప్రకటనలో తెలిపారు.నాటినుండి నేటి వరకి కార్మికులకు అండగా ఏఐటీయూసీ ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా నాయకులు చిరంజీవి దత్తు రెడ్డి అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## ఉగ్రవాదుల కు ధీటైన జవాబు ఇవ్వాలి

**అసోసియేషన్ అధ్యక్షులు అడుసుమిల్లి సుధీర్**

కూకట్ పల్లి, ఏప్రిల్ 29 (ప్రజా జ్యోతి) : ఉగ్రవాదుల దాడికి ధీటైన జవాబివ్వాలని ఎన్డీయే ప్రభుత్వాన్ని దివ్య శక్తి అసోసియేషన్ అధ్యక్షులు అడుసుమిల్లి సుధీర్ కోరారు. శేరిలింగంపల్లి నియోజకవర్గం మియాపూర్ మయూరి నగర్ పరిధిలోని దివ్య శక్తి అసోసియేషన్ ఆధ్వర్యంలో పెహల్గామ్ ఉగ్రదాడిలో మృతి చెందిన 28 మంది ఆత్మ శాంతి కొరకు కొవ్వొత్తులతో దివ్య శక్తి ప్రాంగణంలో ఉగ్రవాదం నశించాలి, భారత్ మాతాకీ జై, టెర్రరిస్టులు డౌన్ డౌన్ అంటూ నినాదాలతో శాంతి ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా అసోసియేషన్ అధ్యక్షులు అడుసుమిల్లి సుధీర్ మాట్లాడుతూ ఈనెల 22న జమ్మూ కాశ్మీర్ లోని పెహల్గామ్ ప్రాంతంలో పాక్ ప్రేరేపిత ఉగ్రవాదుల దాడికి ధీటైన జవాబివ్వాలని ఎన్డీయే ప్రభుత్వాన్ని కోరుతున్నామని, ఇలాంటి సంఘటనలు మళ్లి జరగకుండా ఉండాలంటే ఉగ్రవాదులకు తగిన గుణపాఠం చెప్పాలని అన్నారు.

# ఫార్మాస్యూటికల్ పరిశోధనలో ఆకుల సౌజన్యకు పీహెచ్‌డీ



పటాన్ చెరు/ప్రజాజ్యోతి ఏప్రిల్ 28: హైదరాబాద్‌లోని గీతం స్కూల్ ఆఫ్ ఫార్మసీ పరిశోధక విద్యార్థిని ఆకుల సౌజన్య ఫార్మాస్యూటికల్ రంగంలో చేసిన విశేష పరిశోధనకు గీతం విశ్వవిద్యాలయం పీహెచ్డీ పట్టాను మంజూరు చేసింది. "బయోఇన్ఫర్మేటిక్స్ మెథడాలజీ, ఇన్ విట్రో ఫార్మకోలాజికల్, ఇన్ వివో టాక్సికాలజికల్ మూల్యాంకనం ద్వారా క్యాన్సర్ వ్యతిరేక సమ్మేళనాల గుర్తింపు"పై ఆమె సిద్ధాంత వ్యాసాన్ని సమర్పించారు. ఈ పరిశోధనకు ఫార్మసీ స్కూల్ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ జి.శివకుమార్ మార్గదర్శకత్వం వహించారు. సోమవారం విడుదల చేసిన ప్రకటనలో ఈ వివరాలను వెల్లడించారు. డాక్టర్ సౌజన్య అధ్యయనం క్యాన్సర్ చికిత్సకు సంబంధించి ప్రపంచాన్ని ఎదుర్కొంటున్న అధిక విషపూరితం, ఔషధ నిరోధకత వంటి సమస్యలపై సమర్థ పరిష్కార మార్గాలను సూచిస్తోందని తెలిపారు. ప్రస్తుత పరిశోధనలో 2-బ్యూటైల్-3-(3,5-డయోడో-4-హైడ్రాక్సీబెంజాయిల్) బెంజోఫ్యూరాన్ అనే సమ్మేళనాన్ని క్యాన్సర్ నిరోధకంగా గుర్తించి, తక్కువ విషపూరితం మరియు బలమైన అపోప్టోటిక్ (కణ మరణం) క్రియాశీలతను ప్రదర్శించిందని పేర్కొన్నారు. ఇది భవిష్యత్తులో మరింత ప్రభావవంతమైన, సురక్షితమైన క్యాన్సర్ చికిత్సలకు మార్గం వేసే అవకాశముందని అభిప్రాయపడ్డారు. డాక్టర్ సౌజన్యకు గీతం విశ్వవిద్యాలయం అదనపు ఉప కులపతి ప్రొఫెసర్ డి.ఎస్.రావు, రెసిడెంట్ డైరెక్టర్ డీవీవీఎస్ఆర్ వర్మ, ఫార్మసీ డీన్ ప్రొఫెసర్ జగత్తరణ్ దాస్‌తో పాటు పలు విభాగాల అధిపతులు, అధ్యాపకులు అభినందనలు తెలియజేశారు. డాక్టర్ సౌజన్య విజయంతో గీతం పరిశోధన రంగంలో తన నిబద్ధతను మరింత బలపరుస్తోందని విశ్వవిద్యాలయం వర్గాలు పేర్కొన్నాయి.

# లబ్ధిదారులకు ముఖ్య మంత్రి సహాయ నిధి చెక్కుల పండిణీ

**కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ బండి రమేష్**



బాలానగర్, ఏప్రిల్ 28 (ప్రజా జ్యోతి) : కూకట్ పల్లి నియోజకవర్గం మూసాపేట డివిజన్ ప్రాంతానికి చెందిన తుక్కి శెట్టి.యోగేశ్వర్ కు రూ. 60 వేలు, బాలానగర్ ప్రాంతానికి చెందిన వెంకటాద్రి రాజేశ్వరి కు 32 వేలు, అల్లాపూర్ కి చెందిన అబేదబిరూ. 60వేలు, మూసాపేట సర్కిల్ ఫతేనగర్ డివిజన్ చెందిన కుక్కల బుజ్జమ్మ రూ. 31 వేల మంజూరైన చెక్కులను కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి బండి రమేష్ ద్వారా ముఖ్యమంత్రి సహాయనిధికి ధరకాస్తు చేసుకోగ రూ.1,83,500/- రూపాయలు మంజూరు అయ్యాయి. అట్టి చెక్కులను బండి రమేష్ చేతులమీదుగా బాలానగర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో సోమవారం బాధిత కుటుంబాలకు అందజేశారు.ఈ కార్యక్రమంలో మాజీ వైస్ చైర్మన్ లక్ష్మయ్య, మాజీ కౌన్సిలర్ కుక్కల రమేష్, మేకల రమేష్, రాజేందర్, రాజు, వరహాల స్వామి, కిట్టు, శివ, అస్లాం, మహేష్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా లబ్ధిదారులు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి బండి రమేష్ కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ చైర్మన్ లక్ష్మయ్య, మాజీ కౌన్సిలర్ కుక్కల రమేష్, మేకల రమేష్, రాజేందర్, రాజు, వరహాల స్వామి, కిట్టు, శివ, అస్లాం, మహేష్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా లబ్ధిదారులు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, బండి రమేష్ కు కృతజ్ఞతలు తెలిపారు.

# జమ్మూ కాశ్మీర్ పహల్గామ్ లో పర్యాటకులు పై జరిగిన ఉగ్రదాడికి నిరసన

**జనసేన నాయకుడు ముమ్మారెడ్డి ప్రేమ కుమార్**



కూకట్ పల్లి, ఏప్రిల్ 28 (ప్రజా జ్యోతి) : జమ్ము కాశ్మీర్లో ఉగ్రవాదుల దాడులకు నిరసనగా జనసేన నాయకుడు మెండ వెంకట్ (దొరబాబు), పోతురాజు వెంకట సుభాష్, సలాది శంకర్, అంజి, సోడా సుబ్బు ల ఆధ్వర్యంలో కూకట్ పల్లి నియోజకవర్గం లోని కేపిహెచ్బి టెంపుల్ బస్ స్టాప్ నుండి రోడ్ నెంబర్ 1 కెపిహెచ్బి మెట్రో రైల్వే స్టేషన్ వరకు క్యాండిల్ ర్యాలీ తో భారత్ మాతాకీ జై, ఉగ్రవాదం నశించాలి, ఖబర్దార్ ఉగ్రవాదుల్లారా అను నినాదాలతో చేసుకుంటూ వెళ్లారు. ఈ కార్యక్రమమునకు ముఖ్య అతిథిగా కూకట్ పల్లి నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ ముమ్మారెడ్డి ప్రేమ కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రేమ కుమార్ మాట్లాడుతూ భారతీయులను అందులో హిందువులను వెతికి మరి 28 మందిపై దాడి చేసి చంపడం మహాఘోరమని, ఉగ్రవాదులను వెంటనే హతమార్చాలని, ఉగ్రవాదాన్ని పెంచి పోషిస్తున్న పాకిస్తాన్ అంతం చేయాలని, ఉగ్రవాదాన్ని అంతం మొందించే చర్యపై భారతీయులందరూ కుల మతాలకు అతీతంగా, పార్టీలకు అతీతంగా భారత దేశ ప్రధాని నరేంద్ర మోదీపై ఎంతో నమ్మకం పెట్టుకొని ఉన్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో కూకట్ పల్లి నియోజకవర్గ జనసేన పార్టీ నాయకులు, జనసైనికులు, వీర మహిళలు పాల్గొన్నారు.



# ప్రభుత్వ భూముల్లో నిర్మిస్తున్న అక్రమ నిర్మాణాలు తొలగించాలి

**బీజేవైఎం రాష్ట్ర ఉపాధ్యక్షులు కుమార్ యాదవ్**

**కూకట్ పల్లి, ఏప్రిల్ 28 (ప్రజా జ్యోతి) :** ఆల్విన్ కాలనీ డివిజన్ లో సర్వే నెంబర్ 57, 336 గల ప్రభుత్వ భూములు కబ్జా చెసి నిర్మిస్తున్న అక్రమ నిర్మాణాలను తొలగించాలని అలాగే డివిజన్ లో నెలకొన్న పలు ప్రజా సమస్యలు పరిష్కరించాలని కోరుతూ డివిజన్ అధ్యక్షులు ఎత్తరి రమేష్ ఆధ్వర్యంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రవీందర్ రావ్ తో కలిసి బీజేవైఎం రాష్ట్ర ఉపాధ్యక్షులు కుమార్ యాదవ్ ప్రజావాణి లో జిహెచ్ఎంసి జోనల్ కమిషనర్ అపూర్వ చౌహాన్ ని కలిసి వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా కుమార్ యాదవ్ మాట్లాడుతూ ప్రభుత్వ భూముల్లో ప్రైవేటు వ్యక్తుల దౌర్జన్యాలు, ఆగడాలు రోజు రోజుకు మితిమీరిపోతున్నాయి అన్నారు. రాత్రికి రాత్రే ఇండ్లను కూలుస్తూ ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తున్నారు అని మండి పడ్డారు. ప్రవేట్ వ్యక్తులు ప్రభుత్వ భూములను కబ్జా చేస్తూ నిర్మిస్తున్న అక్రమ నిర్మాణాలను వెంటనే తొలగించి ప్రభుత్వ భూములను కాపాడాలన్నారు. అలాగే అనుమతులు లేకుండా అదనపు అంతస్తులు వేసి నిర్మిస్తున్న అక్రమ నిర్మాణాల పైన కూడా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అలాగే ఏళ్ల తరబడి పెండింగ్ లొ ఉన్న ఎల్లమ్మబండ హిందు స్మశాన వాటిక సమస్యను పరిష్కరించి ప్రజలకు త్వరతగతిన అందుబాటులో తేవాలని అన్నారు. డివిజన్ లొ డ్రైనేజ్, మంచినీటి సమస్యలను కూడా పరిష్కరించాలని కమిషనర్ ని కోరామని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు కమలాకర్ రెడ్డి, విష్ణువర్ధన్ రెడ్డి, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఉగ్రవాదుల కు ధీటైన జవాబు ఇవ్వాలి

**అసోసియేషన్ అధ్యక్షులు అడుసుమిల్లి సుధీర్**

**కూకట్ పల్లి, ఏప్రిల్ 29 (ప్రజా జ్యోతి) :** ఉగ్రవాదుల దాడికి ధీటైన జవాబివ్వాలని ఎన్డీయే ప్రభుత్వాన్ని దివ్య శక్తి అసోసియేషన్ అధ్యక్షులు అడుసుమిల్లి సుధీర్ కోరారు. శేరిలింగంపల్లి నియోజకవర్గం మియాపూర్ మయూరి నగర్ పరిధిలోని దివ్య శక్తి అసోసియేషన్ ఆధ్వర్యంలో పెహల్గామ్ ఉగ్రదాడిలో మృతి చెందిన 28 మంది ఆత్మ శాంతి కొరకు కొవ్వొత్తులతో దివ్య శక్తి ప్రాంగణంలో ఉగ్రవాదం నశించాలి, భారత్ మాతాకీ జై, టెర్రరిస్టులు డౌన్ డౌన్ అంటూ నినాదాలతో శాంతి ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా అసోసియేషన్ అధ్యక్షులు అడుసుమిల్లి సుధీర్ మాట్లాడుతూ ఈనెల 22న జమ్మూ కాశ్మీర్ లోని పెహల్గామ్ ప్రాంతంలో పాక్ ప్రేరేపిత ఉగ్రవాదుల దాడికి




# ప్రజావాణికి 43 ఫిర్యాదులు

**సంగారెడ్డి , మార్చ్ 28 , ప్రజా జ్యోతి న్యూస్ ప్రతినిధి :** ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని అదనపు కలెక్టర్ చంద్రశేఖర్ అధికారులకు సూచించారు. ఐ సి సి జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 43 ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను అదనపు కలెక్టర్ తో పాటు, డి ఆర్ ఓ పద్మజ రాణి లకు విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. కాగా, అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను సత్వరమే పరిష్కరించాలని అదనపు కలెక్టర్ అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.



# కోహెడ లో గుర్తు తెలియని వ్యక్తులు కత్తులతో దాడి

**సెల్ ఫోన్స్,నగదు,గొర్రెలు చోరీ చేసి పరారు**

**అబ్దుల్లాపూర్మెట్ ఏప్రిల్ 28 (ప్రజా జ్యోతి)౦ : ల** గుర్తుతెలియని వ్యక్తులు దాడి చేసి గొర్రెలు సెల్ ఫోన్స్ నగదు అపహరించడమే కాకుండా కత్తులతో దాడి చేసి గాయపరిచిన సంఘటన హయత్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. హయత్ నగర్ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ పి.నాగరాజు గౌడ్ అందించిన వివరాల ప్రకారం కోహెడ గ్రామంలోని వేణుగోపాలస్వామి ఆలయం సమీపంలో నివసిస్తున్న రాసూరి నవీన్ కుషాయిగూడ పోలీస్ స్టేషన్లో ట్రాఫిక్ కానిస్టేబుల్ గా విధులు నిర్వహిస్తున్నారు.తన తండ్రి అయిన రాసూరి శ్రీశైలం కు చెందిన 250 గొర్రెలను నిత్యం రాత్రి పూట అదే గ్రామానికి చెందిన సంపత్ బాల్ రెడ్డి పొలంలో పడుకోబెట్టడం జరుగుతుంది. ఇటీవల శ్రీశైలం అనారోగ్యం బారిన పడడంతో కామినేని ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు.ఈ క్రమంలో గొర్రెల ఆలన పాలన చూసేందుకు నవీన్ తన ఉద్యోగానికి మూడు రోజులు సెలవు పెట్టి ఇంటి వద్దనే ఉంటున్నాడు.ఈ క్రమంలో ఆదివారం తన బావమరిది శ్రీకాంత్ తో కలిసి రాత్రి 8 గంటల సమయంలో భోజనం ముగించుకుని బాల్ రెడ్డి పొలంలో గొర్రెల మంద వద్ద నిద్రించాడు.మరుసటి రోజు తెల్లవారుజామున మూడున్నర గంటల సమయంలో సుమారు పదిమంది గుర్తుతెలియని అపరిచితులు అక్కడకు వచ్చి నవీన్ శ్రీకాంత్ ల సెల్ ఫోన్లు లాక్కొని వారిపై కత్తులతో దాడి చేయడంతో నవీన్ కుడికన్నుపై నుదుటిపై కుడి భుజం వెనుక భాగంలో తీవ్ర గాయాలయ్యాయి. శ్రీకాంత్ ముఖంపై దాడి చేయడంతో అతని కుడి



కన్ను దిగువ భాగంలో తీవ్ర గాయాలయ్యాయి. శ్రీకాంత్ వద్ద ఉన్న ఐదువేల రూపాయల నగదును కూడా దుండగులు బలవంతంగా లాక్కున్నారు. బొలెరో వాహనంలో వచ్చిన అగంతకులు సుమారు 25 నుండి 30 గొర్రెలను వారి వాహనంలో ఎక్కించుకొని పారిపోయారు. వెంటనే నవీన్ 100 నెంబర్ కు కాల్ చేసి పోలీసులకు సమాచారం ఇవ్వగా హయత్ నగర్ పోలీసులు వెంటనే ఘటనా స్థలానికి చేరుకొని బాధితులను చికిత్స నిమిత్తం ఎల్బీనగర్ కామినేని ఆసుపత్రికి తరలించడం జరిగింది. ప్రస్తుతం వారి ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉందన్నారు. వనస్థలిపురం ఏసిపి కాశి రెడ్డి హాస్పిటల్ కు చేరుకొని ఘటనకు సంబంధించిన వివరాలను బాధితుడు నుండి అడిగి తెలుసుకున్నట్లు ఇన్స్పెక్టర్ నాగరాజు గౌడ్ తెలిపారు.రాచూరి నవీన్ ఫిర్యాదు మేరకు నేరానికి ఉపయోగించిన బొలెరో వాహము గా గుర్తించి ఓఆర్ఆర్ సర్వీస్ రోడ్ లో సీసీటీవీ లను పరిశీలించడం జరుగుతుందని, త్వరలోనే నేరస్తులను అరెస్ట్ చేస్తామని ఇన్స్పెక్టర్ నాగరాజు తెలిపారు.

# ఏఐ-ఆధారిత 'హెల్త్ షీల్డ్ అడ్వైజర్' ప్రారంభించిన ఫ్యూచర్ జనరలి ఇండియా ఇన్సూరెన్స్

**ఘట్కేసర్, ఏప్రిల్ 28 (ప్రజా జ్యోతి ):** ఏఐ-ఆధారిత 'హెల్త్ షీల్డ్ అడ్వైజర్'ను ప్రారంభించినట్లు ఫ్యూచర్ జనరలి ఇండియా ఇన్సూరెన్స్ చీఫ్ మార్కెటింగ్, కస్టమర్ ఇంపాక్ట్ ఆఫీసర్ రుచికా వర్మ శనివారం నగరంలో విడుదల చేసిన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఆమె మాట్లాడు తూ ఇది పరిశ్రమలోనే మొట్టమొదటి, వినూత్నమైన ఏఐ-ఆధారిత సాధనం అన్నారు. వ్యక్తులు వారి ప్రత్యేకమైన జీవనశైలికి అనుగుణంగా ఆరోగ్య బీమా కవరేజ్ యొక్క సరైన మొత్తాన్ని నిర్ణయించడంలో సహాయపడటానికి రూపొందించ బడిందని పేర్కొన్నారు. భారత దేశంలో ఆరోగ్య బీమా రక్షణ అంతరం 73 శాతానికి దగ్గరగా ఉందని అంచనా వేయబడిందన్నారు. ఇది ప్రధానంగా తగినంత బీమా కవరేజ్ లేకపోవడం, వైద్య ద్రవ్యోల్బణంతో సహ పెరుగుతున్న ఆరోగ్య సంరక్షణ ఖర్చుల కారణంగా ఉందని అన్నారు. 'హెల్త్ షీల్డ్ అడ్వైజర్' వ్యక్తిగతీకరించిన బీమా కవరేజ్ సిఫార్సులను అందించడానికి జనరేటివ్ ఏఐతో సహ అధునాతన ఏఐ సాంకేతికతలను ఉపయోగించడం ద్వారా ఈ అంతరాన్ని తగ్గించడానికి లక్ష్యంగా పెట్టుకుందన్నారు. వయస్సు, ఆరోగ్య అలవాట్లు, జీవనశైలికి సంబంధించిన వరుస ప్రశ్నలకు సమాధానమివ్వడం ద్వారా, వినియోగదారులు వారి నిర్దిష్ట అవసరాలకు అనుగుణంగా ఉండే బీమా కవరేజ్ మొత్తాల కోసం అనుకూలీకరించిన సూచనలను పొందవచ్చన్నారు. ఇది వ్యక్తులు వారి ప్రస్తుత జీవనశైలి ఆధారంగా వారి అవసరాలను ఖచ్చితంగా




ప్రతిబింబించే కవరేజీని ఎంచుకుంటారని నిర్ధారిస్తుందని అన్నారు. ఫ్యూచర్ జనరలిలో, కస్టమర్ అనుభవాన్ని మెరుగు పరచడానికి తాము సాంకేతికతను ఉపయోగించుకోవడానికి కట్టుబడి ఉన్నామన్నారు. హెల్త్ షీల్డ్ అడ్వైజర్ ప్రారంభం ఆరోగ్య బీమాను ఎంచుకునే ప్రక్రియను సరళంగా, మరింత పారదర్శకంగా, నిజంగా వ్యక్తిగతీకరించడానికి తమ ప్రయత్నాలలో కీలకమైన పురోగతిని సూచిస్తుందన్నారు. అధునాతన అల్గోరిథంలు, డేటా ఆధారిత అంతర్దృష్టులను ఉపయోగించడం ద్వారా, హెల్త్ షీల్డ్ అడ్వైజర్ కస్టమర్లకు వారి నిర్దిష్ట ఆరోగ్య అవసరాలు, జీవనశైలి ఆధారంగా సరైన ప్రణాళికను ఎంచుకోవడంలో వారికి మార్గనిర్దేశం చేసే సజావుగా, సహజమైన ఇంటర్ఫేస్తో సాధికారతను అందిస్తుందని తెలిపారు.




## మేడే ఉత్సవాలను జయప్రదం చేయండి

అబ్దుల్లాపూర్ మెట్టు ఏప్రిల్ 28 (ప్రజాజ్యోతి) : హయత్ నగర్ 1.2 డిపోల వద్ద (ఎంప్లాయిస్ యూనియన్ ఆఫీస్ దగ్గర) సోమవారం మే డే గోడ పత్రికను ఆవిష్కరించడం జరిగినది. ఈ ఆవిష్కరణ కార్యక్రమంలో హయత్నగర్ డిపో ఎంప్లాయిస్ యూనియన్ సెక్రటరీ ఏఐటీయూసీ రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు ఆమనగంటి వెంకన్న పాల్గొని మేడే దినోత్సవాన్ని అమరుల స్పూర్తితో విజయవంతం చేయాల్సిన అవసరం ఎంతో ఉన్నదని,కార్మిక కర్షక ప్రయోజనాల కోసం ఆనాడు 1886 మే 1న సమ్మె చేయాలని ప్రపంచ కార్మిక సంఘాల సమైక్య సోషలిస్టు కార్మిక సంఘాల సమ్మె మార్కెట్ వద్ద భారీ నిరసన ప్రదర్శన ఎనిమిది గంటల పని దినం కోసం కదం తొక్కిన కార్మికులు పెట్టుబడిదారి వారి గుండాలు పోలీసులు జరిపిన తుపాకీ కాల్పుల్లో చనిపోయిన వారి రక్తంతో తడిసినదే మన ఎర్రజెండా అని వివరించారు.ప్రధానంగా మన ఆర్టీసీలో విపరీతమైన పని భారంతో దీర్ఘకాలిక సమస్యలు కార్మికులు ఎదు ర్కొంటున్నారన్నారు. గత ప్రభుత్వం 10 సంవత్సరాలు ఆర్టీసీ కార్మికులకు చేసిన అన్యాయాన్ని గుర్తు చేసుకొని ఆ ప్రభుత్వం దిగిపోవడంలో ఆర్టీసీ కార్మికులు ముఖ్య భూమిక పోషించారన్నారు. ఈనాటి ప్రభుత్వం పై ఎంతో నమ్మకంతో వారికి సపోర్ట్ చేసి మన కుటుంబ సభ్యులు మొత్తం ఓట్ల ద్వారా ఈ ప్రభుత్వాన్ని గద్దెనెక్కించడంలో ప్రధాన పాత్ర పోషించామని, సంవత్సరం గడిచిపోయిన మన సమస్యలు ఎక్కడ వేసిన గొంగడి అక్కడే ఉన్న చందంగా ఉన్నాయని, కార్మికులంతా ఐక్యమత్యంతో మే 7 నుంచి( జరగబోయే ఆర్టీసీ సమ్మెను) జయప్రదం చేయాలని కార్మికులకు పిలుపునివ్వడం జరిగినది. ఈ కార్యక్రమంలో కేకే మూర్తి డిటి రావు బాలరాజు మధుసూదన్ రాజు తదితరులు పాల్గొన్నారు.

## ప్రపంచ కార్మిక దినోత్సవాన్ని విజయవంతం చేయండి

**- ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి వడ్ల సత్యనారాయణ**

చేవెళ్ల ఏప్రిల్ 28(ప్రజా జ్యోతి): ప్రపంచ కార్మిక దినోత్సవాన్ని విజయవంతం చేయాలని ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి వడ్ల సత్యనారాయణ అన్నారు. సోమవారం చేవెళ్ల మున్సిపాలిటీ పరిధిలోని అనెక్స్ గ్లాస్ కంపెనీ దగ్గర మండల ప్రధాన కార్యదర్శి డప్పు శివయ్య అధ్యక్షతన 139వ మే డేకు సంబంధించిన గోడ పత్రికను ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి వడ్ల సత్యనారాయణ హాజరై కార్మికులతో కలిసి విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... దేశంలో మోడీ ప్రభుత్వం వచ్చిన తర్వాత కార్మికులపై దాడులు పెరిగాయని పోరాడి సాధించుకున్న 44 రకాల చట్టాలను నాలుగు కోడ్ లుగా చేసి కార్మికులకు తీవ్రమైన అన్యాయాన్ని చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. కార్మికులు ఐక్యమత్యంగా ఉండి హక్కుల కోసం పోరాడాలని 139వ మే డే ను ఘనంగా నిర్వహించాలని కార్మికులకు పిలుపునిచ్చారు. 8 గంటల పని దినాలను సాధించుకున్న రోజును మే డేగా జరుపుకుంటామని ఇది కార్మికుల పండుగ అని నాలుగు కోడ్ అమల్లోకి రావడం వల్ల 8 గంటల పని విధానం పోయి 12 గంటల పని విధానము కొన్ని రాష్ట్రాల్లో అమల్లోకి వచ్చిందని దీనివల్ల కార్మికులకు తీవ్రమైన నష్టం వాటిల్లుతుందని ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్లాస్ కంపెనీ కార్మికులు పురుషోత్తం, శేఖర్, ఇంద్రారెడ్డి, నరసింహులు, ఐలయ్య లింగం గౌడ్, సురేష్, రమేష్, శ్రీకాంత్ అభి తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు ఉత్తమ భవిష్యత్తుకు పునాదులు

**ఐ- అటవీ ,దేవాదాయ ధర్మాదాయ, పర్యావరణ శాఖ మంత్రి కొండా సురేఖ**

సంగారెడ్డి ,మార్చ్ 28 , ప్రజా జ్యోతి న్యూస్ ప్రతినిధి : విద్యార్థులు సంప్రదాయ మార్గాలను మాత్రమే ఆశ్రయించకుండా, స్వీయ లక్ష్యాలతో ముందుకు సాగాలని అటవీ, దేవాదాయ ధర్మాదాయ, పర్యావరణ శాఖ మంత్రి కొండా సురేఖ అన్నారు. సోమవారం హత్నూర మండల కేంద్రంలో ని అంబేద్కర్ రెసిడెన్షియల్ కళాశాలలో ఒక కోటి రూపాయలతో నిర్మించిన భోజనశాలకు, 60.50 లక్షలతో నిర్మించిన సిసి రోడ్లకు,ఎంపీ రఘు నందన్ రావు, జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు, %మీజ% అంజిరెడ్డి లతో కలిసి మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభ లో మంత్రి కొండా సురేఖ మాట్లాడారు. విద్యార్థులు తమ భవిష్యత్తుకు ఉత్తమ పునాది వేసుకోవాలని విద్యార్థులకు సూచించారు. అనంతరం ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షలలో రాష్ట్రంలోనే ఉత్తమ ర్యాంకులు సాధించిన 25 మంది విద్యార్థులకు, వారి తల్లిదండ్రులకు శాలువాతో సత్కరించి మొమెంటులో అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ... విద్యార్థులు సంప్రదాయ పద్ధతిలో కాకుండా ఉజ్వలమైన భవిష్యత్తుకు పునాదులు వేసుకోవాలన్నారు. కళాశాల ప్రశాంత వాతావరణంలో ఉండాలన్నారు.నూతన ప్రభుత్వం లో డైట్, కాస్మెటిక్ చార్జీలు పెంచి,నూతన మెనూ ను అమలు చేశామన్నారు. రోజు వారి మెనూ కచ్చితంగా అమలు చేయాలన్నారు.ఎండ వేడి పెరిగి పోయిందని, చెట్లు నరకవద్దన్నారు. డిమాండ్ ఉన్న కోర్సులు ఎంచుకోవాలన్నారు.విద్యార్థులకు హాస్టల్ లో సమస్యలు ఉంటే చెప్పుకోవడానికి కంప్లైంట్ బాక్స్ ఏర్పాటు చేయాలన్నారు . ఎంపీ రఘు నందన్ రావు మాట్లాడుతూ... విద్యార్థులు ఆకాశమే హద్దు గా ఉన్నత స్థాయిలో లో స్థిరపడాలన్నారు. దేశ భవిష్యత్తు తరగతి గదిలో నిర్మించబ డుతుందని స్వామి వివేకానంద చెప్పారని గుర్తు చేశారు. విద్యార్థులకు ఇష్టమైన రంగాన్ని ఎంచుకోవలన్నారు . తల్లితండ్రుల ఇష్ట ఇష్టాలు పిల్లలమీద రుద్దవద్దని సూచించారు. గతంలో చాలా పేదరికం నుంచి మాలవత్ పూర్ణ , లిఖిత్ జరీన్ లను ఆదర్శంగా తీసుకోవాలి అని అన్నారు. జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు మాట్లాడుతూ ఈ కళాశాలల్లో ఐఐటి, జేఈఈ లకు శిక్షణ కార్యక్రమాన్ని అందిస్తున్నామని , విద్యార్థులకు అన్ని విధాలుగా



అవకాశాలు కల్పిస్తున్నట్లు తెలిపారు. విద్యార్థులు ఉత్తమ భవిష్యత్తు నిర్మించుకోవాలన్నారు. అంతకు ముందు హత్నూర మండల కేంద్రంలో ని తహసిల్దార్ కార్యాలయం ప్రాంగణం లో నూతన తహసీల్దార్ కార్యాలయ నిర్మాణానికి భూమి పూజ చేశారు. అనంతరం ప్రాంగణం లో చేసి మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్, మెదక్ జిల్లా గ్రంధాలయ చైర్మన్ సుహాసిని రెడ్డి,అదనపు కలెక్టర్ మాధురి,ఆర్ డి ఓ రవీందర్ రెడ్డి , తాసిల్దార్ పర్వీన్ షేక్, కళాశాల ప్రిన్సిపల్ మధుసూదన్, కళాశాల అధ్యాపకులు,ఎప్రజా ప్రతినిధులు, తల్లితండ్రుల, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



# గిన్నీస్ వరల్డ్ రికార్డ్స్ లో శాస్త్రీయ కూచిపూడి నృత్యం

**-వరల్డ్ రికార్డ్స్ ప్రశంసా పత్రాలతో ఘనంగా విజయోత్సవ సభ**

హైదరాబాద్, ఏప్రిల్ 28 (ప్రజా జ్యోతి) : తెలుగువారి సొంతమైన శాస్త్రీయ కూచిపూడి నృత్యం ప్రాంతాన్ని, దేశాన్ని హద్దులుదాటి అంతర్జాతీయం పేరు ప్రఖ్యాతులు సాధించి విరాజిల్లడమే కాకుండా ప్రపంచంలో ప్రతిష్టాత్మక గిన్నీస్ వరల్డ్ రికార్డ్స్ లో చెరగని స్థానం సాధించుకొంది. ఇందుకు ప్రఖ్యాత జాతీయ సాంస్కృతిక సంస్థ భారత్ ఆర్ట్స్ అకాడమీ సాహసోపేతంగా ముందుకువచ్చి పూనుకొని విజయం సాధించి తెలుగుజాతి ఆత్మగౌరవాన్ని మరోసారి విశ్వవ్యాప్తం చేయడం విశేషం. భారత్ ఆర్ట్స్ అకాడమీ గత డిసెంబరు 24 సాయంత్రం బాలయోగి స్టేడియంలో తెలుగు రాష్ట్రాలకు చెందిన సుమారు 400 మంది కూచిపూడి నాట్యగురువులు తమ 4218 మంది కూచిపూడి శిష్య కళాకారులతో ఒకేసారి అంతా కలిసి ఏకధాటిగా 15 నిముషాలసేపు కూచిపూడి జనుత శబ్దం అంశాన్ని గిన్నీస్ వరల్డ్ రికార్డ్స్ ప్రతినిధులు, ఆ ప్రదర్శనకు ముఖ్య అతిథులుగా తెలంగాణ మంత్రులు జూపల్లి కృష్ణారావు, దనసరి అనుసూయ(సీతక్క) తదితర విశిష్ట అతిథులు, అసంఖ్యాక ప్రేక్షకుల సమక్షంలో అత్యంత అద్భుతంగా కూచిపూడి నృత్యాన్ని ప్రదర్శించి కూచిపూడి నృత్యాన్ని ప్రదర్శింపజేసిన భారత్ ఆర్ట్స్ అకాడమీ పేరును గిన్నీస్ వరల్డ్ రికార్డ్స్ లో నమోదుచేసినట్లు ప్రకటించి ధ్రువీకరణ పత్రాన్ని ముఖ్య అతిథుల చేతులమీదుగా సంస్థ అధ్యక్ష కార్యదర్శులు లయన్ డాక్టర్ కె.వి.రమణారావు, లయన్ లలితారావులకు అందజేసిన విషయం విదితమే. ఇటీవలే గిన్నిస్ వరల్డ్ రికార్డ్స్ సంస్థ నుండి సంబంధిత ఒరిజినల్స్ అందుకొని బొగ్గులకుంట తెలంగాణ సారస్వత పరిషత్తులోని




డా.దేవులపల్లి రామానుజరావు కళామందిరంలో తెలంగాణ భాష సాంస్కృతిక శాఖ సౌజన్యంతో భారత్ ఆర్ట్స్ అకాడెమీ అధ్యక్ష కార్యదర్శులు లయన్ డా. కె.వి.రమణారావు, లలితారావుల నిర్వహణలో ఆనాటి రికార్డ్స్ కార్యక్రమంలో పాల్గొన్న కూచిపూడి కళాకారులు, నాట్య గురువులతో అంగరంగ వైభవంగా విజయోత్సవ సభ నిర్వహించి ముఖ్య అతిథులుగా విచ్చేసిన ప్రముఖులు కాల్వ సుజ్ఞాత, కోలేటి దామోదరుప్తా. డా.వసుమర్తి శేషుబాబు, పసుమర్తి వెంకటేశ్వర శర్మ, జ్యోతిరెడ్డి, పసుమర్తి శ్రీనివాసశర్మ, చింతా శివ ఆదినారాయణ తదితరుల చేతులమీదుగా గురువులకు గిన్నిస్ వరల్డ్ రికార్డ్స్ జ్ఞాపికలు, కళాకారులకు ప్రశంసాపత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా కార్యక్రమానికి హాజరైన కూచిపూడి కళాకారులు వివిధ అంశాలతో కూచిపూడి నృత్య ప్రదర్శనలతో వీక్షకులకు కనువిందు గావించారు.

## కేసీఆర్ మాటలు ప్రజలు నమ్మే స్థితిలో లేరు

- పదేళ్లలో రాష్ట్ర అభివృద్ధి చేయని వారిని ఇంకా నమ్ముతారా
- బీజేపీ చేవెళ్ల మండల ఉపాధ్యక్షులు క్రిష్ణమోహన్



**చేవెళ్ల ఏప్రిల్ 28(ప్రజా జ్యోతి):** పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో ప్రజలను పట్టించుకొని కేసీఆర్ వరంగల్ సభలో నీతులు మాట్లాడితే ఇంకా ప్రజలు నమ్మే స్థితిలో లేరని చేవెళ్ల మండల బీజేపీ ఉపాధ్యక్షులు క్రిష్ణమోహన్ అన్నారు. వరంగల్ సభలో కేసీఆర్ మాట్లాడిన మాటలు విన్న తరువాత అధికారం పోయిన భ్రమలో మాట్లాడుతున్నారని పేర్కొన్నారు. ఇచ్చిన హామీలు తుంగలో తొక్కి పదేళ్ళ ప్రజలను అన్ని రంగాల్లో మోసం చేసి ఇంకా కాకమ్మ కథలు చెబితే ప్రజలు నమ్మరు కేసీఆర్ అంటూ విమర్శించారు. అధికారంలో ఉన్నప్పుడు ఇచ్చిన ప్రధాన హామీలు ఎందుకు నెరవేర్చలేదో వాటి గురించి మాట్లాడలేదు అని ఎద్దేవా చేశారు. పదేళ్ళ మీ పాలన పట్ల ప్రజలకు బేజారయి గద్దె దించారని గుర్తు చేశారు. మళ్ళీ అధికారంలోకి రావడానికి ఎన్నో ప్రయత్నాలు చేస్తున్న బీఆర్ఎస్ ఆశలు పగటి కలలు మాత్రమే అని స్పష్టం చేశారు. తెలంగాణ రాష్ట్రం కోసం ప్రాణ త్యాగాలు చేసిన అమర వీరుల కుటుంబాలను మరిచిపోయారని అన్నారు. వాళ్ళకు ఏం చేశారని ప్రశ్నించారు.

## శ్రీ దుర్గానగర్ కాలనీ నూతన కమిటీ అధ్యక్షుడిగా

**సూరేపల్లి శ్రీనివాస్**

**ప్రజా జ్యోతి ఎల్బీనగర్ ప్రతినిధి:** హయత్ నగర్ డివిజన్ పరిధిలోని శ్రీ దుర్గానగర్ కాలనీ రెసిడెన్షియల్ అసోసియేషన్ నూతన కమిటీ అధ్యక్షుడుగా సూరేపల్లి శ్రీనివాస్ ఆదివారం ఎన్నికైనట్లు ఒక ప్రకటన లో తెలిపారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాలనీలో ఉన్నటువంటి సమస్యలను పరిష్కరించే దిశగా కొనసాగుతానని ఎలాంటి సమస్యలు ఉన్న వచ్చి చర్చించవచ్చు అని అభివృద్ధి వైపు అడుగులు వేయాలని ఈ సందర్భంగా అన్నారు. అనంతరం కార్పొరేట్ కళ్యాణ్ నవజీవన్ శాలువాతో సత్కరించినారు కాలనీ ఉపాధ్యక్షులుగా కొంపల్లి సైదులు గౌడ్, గండు లింగస్వామి గౌడ్, గౌరవ సలహాదారుగా భూపతి వీరస్వామి గౌడ్, ప్రధాన కార్యదర్శి గా తొగిటి నాగ బ్రహ్మం, జాయింట్ సెక్రటరీలుగా పగుడాల వెంకటేష్, వాడపల్లి అనిత, ట్రెజర్ గా పానుగోటి శశాంక్ రావు, ఆర్గనైజింగ్ సెక్రటరీలుగా పటేల్ సంజీవ,దేవరకొండ రవి,పానుగోటి అశ్విని, నారి ధనమ్మ, ఎగ్జిక్యూటివ్ మెంబర్లుగా తన్నీరు వాసు,నారి భీరయ్య, కొయ్యడ సుశీల, అల్లే కృష్ణయ్య, కరపాల రత్నం, సప్పిడి నాగేష్,బైరగోని విజయరాణి కమిటీ సభ్యులుగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా నూతన కమిటీ అధ్యక్షుడు సూరేపల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ కాలనీ సంక్షేమాభివృద్ధి కోసం అహర్నిశలు పని చేస్తానని తెలిపారు.తనకు పదవీ బాధ్యతలు అప్పగించిన కాలనీవాసులకు కృతజ్ఞతలు తెలిపారు.అనంతరం కమిటీ సభ్యులతో కలిసి స్థానిక డివిజన్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి ని మర్యాద పూర్వకంగా కలిశారు.



# దేశంలో తీవ్రవాదాన్ని కూకటి వేళ్ళతో పెకిలించాలి

(మొదటి పేజీ తరువాయి)

అవగాహన సదస్సును ప్రారంభించారు. ఈ సందర్భంగా భూభారతి- నూతన ఆర్వోఆర్ చట్టానికి సంబంధించిన అంశాలు, మార్గదర్శకాలపై వీడియో సందేశాన్ని ప్రదర్శించారు. ఈ సందర్భంగా మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ... దేశంలో తీవ్రవాదాన్ని కూకటి వేళ్ళతో పెకిలించలన్నారు. తీవ్ర వాదుల దాడి హేయమైన చర్యగా అభివర్ణించారు. దేశంలో తీవ్రవాదాన్ని నిర్మూలించడానికి కేంద్ర ప్రభుత్వానికి తమ పార్టీ పూర్తి అండగా ఉంటుందని ఎంపీ రఘు నందన్ రావుకు తెలిపారు. అత్యంత ప్రతిష్టాత్మకమైన భూభారతి చట్టం ప్రయోజనాలు సామాన్య ప్రజలకు చేరినప్పుడే దానికి సార్ధకత ఏర్పడుతుందని అన్నారు. రైతులు, ప్రజల మేలు కోసం ఈ చట్టాన్ని తీసుకువచ్చిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రాష్ట్ర మంత్రులకు కృతజ్ఞతలు తెలియజేశారు. త్వరలో గ్రామ పరిపాలన అధికారులను ప్రభుత్వం నియమిస్తుందని తెలిపారు. భూ సమస్యలు లేని రాష్ట్రంగా తెలంగాణను తీర్చిదిద్దాలన్న లక్ష్యంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారధ్యంలో భూభారతి చట్టాన్ని తీసుకువచ్చామని అన్నారు. తెలంగాణ ప్రజా ప్రభుత్వం తీసుకొచ్చిన భూ భారతి దేశానికే రోల్ మోడల్ అని అన్నారు. జ భారతి చట్టంపై ప్రజల్లో అవగాహన కల్పించడంతోపాటు, పకడ్బందీగా అమలు చేయాలన్న లక్ష్యంతో జిల్లాలోని అన్ని మండలాల్లో జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో అవగాహన సదస్సులను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ధరణి స్థానంలో కొత్త భూమి హక్కుల రికార్డు - భూ భారతి చట్టం అని ఈ చట్టం లో హక్కుల రికార్డులలో తప్పుల సవరణకు అవకాశం, రిజిస్ట్రేషన్, మ్యుటేషన్ చెయ్యడానికి ముందు భూముల సర్వే, మ్యాప్ తయారీ



,పెండింగ్ సాదాబైనామా దరఖాస్తుల పరిష్కారం అవకాశం ఉందన్నారు. వారసత్వంగా వచ్చిన భూములకు మ్యుటేషన్ చేసే ముందు నిర్ణీత కాలంలో విచారణ చేయాలని, భూమి హక్కులు మ్యుటేషన్ చేసి రికార్డులలో నమోదుకు, పాసు పుస్తకాలలో భూమి పటం ఏర్పాటుకు అవకాశం ఉందన్నారు. భూ సమస్యల పరిష్కారనికి రెండు అంచెల అప్పీల్ వ్యవస్థ, వ్యక్తికి ఆధార్ భూమికి భూధార్ కార్డుల జారీ చేస్తున్నట్లు చట్టంలో ఉందని తెలిపారు. ఇంటి స్థలాలకు, ఆబాది,వ్యవసాయేతర భూములకు హక్కుల రికార్డు, రైతులకు ఉచిత న్యాయ సహాయం ,గ్రామ రెవిన్యూ రికార్డుల నిర్వహణ, మోసపూరితంగా హక్కుల రికార్డులు మార్చి ఎవరైన ప్రభుత్వ, భూదాన్, అసైన్డ్, ఎండోమెంట్, వక్ఫ్ భూములకు పట్టాలు పొందితే రద్దు చేసే అధికారన్నీ కూడా పొందుపరిచారని,రికార్డులో తప్పుల సవరణకు ,హక్కుల రికార్డుల్లో తప్పుల సవరణకు కూడా అవకాశం ఉందని ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఎంపీ రఘు నందన్ రావు మాట్లాడుతూ భూ భారతి చట్టం లో రైతులకు చట్టాలపై అవగాహన కల్పించి, భూ సమస్యలు లేకుండా చూడాలన్నారు.

## కైదమ్మ కుంట చెరువును సుందరీకరణగా తీర్చిదిద్దుతాం

**పిఏసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ**

**శేరిలింగంపల్లి,ఏప్రిల్ 28 (ప్రజాజ్యోతి):** కైదమ్మ కుంట చెరువు పునరుద్ధరణ తో దశ దిశ మారునని, చెరువును సుజల జలం తో అపురూప దృశ్యకావ్యంగా ఆవిష్కృతంగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా పనిచేస్తాం పిఏసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ.హాఫీజ్పేట్ డివిజన్ పరిధిలోని కైదమ్మ కుంట చెరువు సుందరికరణలో భాగంగా నెక్సస్ సెలెక్ట్ మాల్ కంపెనీ వారి సిఎస్ఆర్ నెక్సస్ సెలెక్ట్ మాల్ ద్వారా మల్లిగవాడ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో స్వచ్ఛందంగా చేపట్టనున్న చెరువు పునర్జీవనంలో భాగంగా సుందరికరణ మరియు పునరుద్ధరణ పనులను ఇరిగేషన్,జలమండలి అధికారుల తో కలిసి పరిశీలించిన పిఏసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ.ఈ సందర్భంగా పిఏసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ మాట్లాడుతూ... కైదమ్మ కుంట చెరువు దశ దిశ మారునని, వర్షాకాలం లోపు పనులు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులో కి తీసుకురావాలని కైదమ్మ కుంట చెరువు పునరుద్ధరణ ప్రభుత్వం, పరిశ్రమలు మరియు సమాజం మధ్య భాగస్వామ్య ప్రయత్నాలు అర్థవంతమైన పర్యావరణ పురోగతిని ఎలా నడిపించగలదో చెప్పడానికి ఒక శక్తివంతమైన ఉదాహరణగా నిలుస్తుంది. ఈ ప్రాజెక్ట్ కీలకమైన సహజ వనరులను పునరుజ్జీవింప జేయడమే కాకుండా రాష్ట్రవ్యాప్తంగా భవిష్యత్తులో సుస్థిరమైన అభివృద్ధి కోసం ఒక నమూనాను ఏర్పాటు చేస్తుంది అని అన్నారు. కైదమ్మ కుంట చెరువు కు నేటి తో దశ దిశ మారినది అని, ఎన్నో ఏండ్ల సమస్య నేటి తో తీరునని, శాశ్వత పరిష్కారం దిశగా చెరువును అభివృద్ధి చేపట్టడం జరిగినది అని,మురికి కూపంలాంటి చెరువు స్వచ్ఛమైన మంచి నీరు లాంటి చేరువుగా తీర్చిదిద్దడమే ధ్యేయంగా పని చేసి నిరూపించడం జరుగుతుంది అని ,చెరువు పునర్జీవనం తరువాత సుజల జలం తో అపురూప దృశ్యకావ్యం గా ఆవిష్కృతమైతది అనడంలో ఎటువంటి సందేహం లేదు అని , చెరువు కట్ట చుట్టూ చెట్లు పెంచి చక్కటి ఆహ్లాదకరమైన వాతావరణం కలిపిస్తామని ఎమ్మెల్యే గాంధీ తెలియచేసారు.సి ఎస్ ఆర్ ఫండ్స్ ద్వారా మల్లిగవాడ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో



సుందరికరణ చేపట్టుటకు ముందుకు రావడం చాలా అభినదించదగ్గ విషయం అని, సమాజ హితం ,సమాజ సేవ చేయడం కోసం ముందుకు రావడం చాలా గర్వించదగ్గ విషయ అని, సాఫ్ట్ వెర్ సంస్థ ప్రతినిధులను ప్రత్యేకంగా అభినదిస్తున్నాను అని ఎమ్మెల్యే గాంధీ పేర్కొన్నారు. చెరువు సుందరికరణ, సంరక్షణ,అభివృద్ధి పనులు త్వరితగతిన చేపట్టడం జరుగుతుంది అని,త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులో కి తీసుకువస్తామని,ఎమ్మెల్యే గాంధీ తెలియచేసారు. అదేవిధంగా చెరువు సుందరికరణ లో భాగంగా చెరువు కట్ట పటిష్ఠం పరిచేలా పునరుద్ధరణ , మురుగు నీరు చెరువు లో కలవకుండా ప్రత్యేకంగా చెరువు చుట్టూ నిర్మించే మురుగు నీటి కాల్వ నిర్మాణం అలుగు మరమ్మత్తులు,చెరువు కట్ట బలోపేతం ,పునరుద్ధరణ పనులు, వాకింగ్ ట్రాక్ వంటి పనులు చేపడుతామని ఎమ్మెల్యే గాంధీ పేర్కొన్నారు చెరువు సంరక్షణ లో భాగంగా చెరువు చుట్టూ ఫెన్సింగ్ (కంచె) నిర్మాణం,చెరువు యొక్క అలుగు నిర్మాణము,చెరువు సుందరికరణ పనులు చేపడుతున్నాం అని ,చెరువు సుందరికరణ,అభివృద్ధి పనులు నాణ్యత ప్రమాణాలతో చేపట్టాలని, నాణ్యత విషయంలో ఎక్కడా రాజీ పడకూడదని, త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులో కి తీసుకురావాలని అధికారులకు తెలియచేశారు అదేవిధంగా ప్రణాళిక తో పనులు చేపట్టాలని ఎమ్మెల్యే గాంధీ పేర్కొన్నారు .అదేవిధంగా చెరువులను సంరక్షిణచడమే ధ్యేయంగా పనిచేస్తున్నాం అని ఎమ్మెల్యే గాంధీ తెలియచేసారు.



## ఫుట్ పాతు పై అక్రమదుకాణాలు

**పట్టించుకోని అధికారులు**

**శేరిలింగంపల్లి,ఏప్రిల్ 28 (ప్రజాజ్యోతి):** శేరిలింగంపల్లి నియోజకవర్గం లని కొండాపూర్ డివిజన్ పరిధిలోని రాజరాజేశ్వరి కాలనీలోని 100 ఫీట్ల రోడ్డులో వ్యాపారస్తులు రోడ్ల మీద ఫుట్పాత్‌లపై అక్రమంగా వ్యాపారాలు చేయడం వల్ల కాలనీ వాసులు, వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదు ర్కొంటున్నారు రోడ్డును ఆక్రమించడం వల్ల ట్రాఫిక్ సమస్యలు, ఇతర ఇబ్బందులు తలెత్తుతున్నాయి. వ్యాపారస్తులు రోడ్ల పక్కన అక్రమంగా ఫుట్ పాత్ కబ్జా చేయడం,ట్రాఫిక్ జాం క్రియేట్ చేయడం, ధూళి, ధూమంతో గాలి కాలుష్యం వంటి సమస్యలు ఉన్నాయని కాలనీ వాసులు, వాహనదారులు అంటున్నారు. ఈ సందర్భంగా కాలనీ వాసులు మాట్లాడుతూ ఫుట్ పాత్ లపై అక్రమ వ్యాపారాలను తొలగించి ట్రాఫిక్ నియంత్రణను మెరుగుపరచాలని కాలనీ వాసులు కోరుతున్నారు.

## బిజెపి మండల సంస్థాగత ఎన్నికలు

**షాబాద్ ఏప్రిల్ 26(ప్రజా జ్యోతి) :** బిజెపిమండలసంస్థగతఎన్నికలలో పాల్గొన్న బిజెపి కార్యకర్తలు నాయకులు .ఈ యొక్క సంసాగతా ఎన్నికలలో బిజెపి జనరల్ సెక్రెటరీ రెండు పోస్టులకు గాను 9 మంది పోటీ పడడం జరిగింది అదేవిధంగా నాలుగు ఉపాధ్యక్షుడు పదవులకు పది మంది పోటీ చేయడం జరిగింది . అదేవిధంగా ఆరుగురు కార్యవర్గ సభ్యులకు పదిమంది పోటీ చేయడం జరిగింది కోశాధికారికి కృష్ణ చారి పోటీ చేయడం జరిగింది ఈ యొక్క కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు హాజరు కావడం జరిగింది అదేవిధంగా మాజీ ఎమ్మెల్యే కె ఎస్ రత్నం గారు మరియు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కంచర్ల ప్రకాష్, రాష్ట్ర కౌన్సిల్ నెంబర్ ప్రతాప్, ప్రభాకర్ రెడ్డి, నరసింహారెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి శ్రీధర్ రెడ్డి, జిల్లా కౌన్సిల్ మెంబర్ సతీష్ రెడ్డి,రాష్ట్ర బీజేవైఎం స్వచ్ఛభారత్ సెల్ కన్వీనర్ రాము,మాజీ మండలాధ్యక్షులు రవీందర్, అదేవిధంగా ఎల్ కిరణ్, బీజేవైఎం జిల్లా అధికార ప్రతినిధి మహేందర్ మరియు జనరల్ సెక్రెటరీ సురేష్, హరీష్, సీనియర్ నాయకులు శ్యామా నారాయణ, జనార్ధన్ రెడ్డి ఎస్సీ మోర్చా మహేందర్, బీజేవైఎం మండల ప్రెసిడెంట్ మహేష్, ఓబీసీ మోర్చా మండల అధ్యక్షులు గోవర్ధన్ రవి చారి, అనంతరం,రాజు, రాజీవ్ రెడ్డి, గణేష, సురేష్, శ్రీనివాస్, మల్లేష్, రామకృష్ణ, సునీల్, రాజకుమార్,ఉపేందర్ రెడ్డి, శ్రీను రెడ్డి, మరియు బిజెపి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు



# ఏసీబీ అధికారులకు చిక్కిన శామీర్ పేట్ ఎస్సై

**ఓ కేసు నుండీ తప్పించేందుకు 2లక్షలు తీసుకున్న ఎస్సై పరుశురాం**

**అదనంగా మరో 22వేలు చెత్త బుట్టలో వేసి వెళ్లాలని డిమాండ్**

**శామీర్ పేట్, ఏప్రిల్ 28,(ప్రజాజ్యోతి) :** చట్టాన్ని రక్షించి,ప్రజలకు భరోసా కల్పించాల్సిన ఖాకీలు అడ్డదారులు తొక్కుతున్నారు. ప్రజలకు భరోసా ఇవ్వాల్సింది పోయి అదే ప్రజల చేత ఛీ కొట్టించుకుంటున్నారు.తెలంగాణలో లంచాలు తీసుకుంటూ పట్టుబడుతున్న ఖాకీల సంఖ్య రోజురోజుకి ఎక్కువవుతుంది.వరుసగా లంచాలు తీసుకుంటూ ఏసీబీ అధికారులకు చిక్కుతున్నారు పోలీసులు. ఇంత మంది అధికారులు పట్టుబడుతున్న వారి ప్రవర్తనలో మాత్రం మార్పు రావడం లేదు. తాజాగా మేడ్చల్ జిల్లా శామీర్ పేట్ పోలీస్ స్టేషన్ ఎస్సై పరుశురాం 22వేలు లంచం తీసుకుంటుండగా ఏసీబీ అధికారులకు సోమవారం రెడ్ హ్యాండెడ్ గా పట్టుపడ్డాడు. ఏసీబీ డీఎస్పీ శ్రీధర్ మీడియాకు వివరాలు వెల్లడించారు. ఈ నెల 20వ తేదీన శామీర్ పేట్ పోలీస్ స్టేషన్ లో ఓ చీటింగ్ కేసులో కేసు నుండీ తప్పించేందుకు ఎస్సై పరుశురాం ఓ బాధితుడీ నుండీ 2లక్షలు లంచం డిమాండ్ చేసినట్లు ఏసీబీ అధికారులు తెలిపారు. రెండు లక్షలు లంచం తీసుకున్న ఎస్సై పరుశురాం అదనంగా మరో 25వేలు డిమాండ్ చేయడం తో బాధితుడు ఏసీబీ అధికారులను ఆశ్రయించినట్లు తెలిపారు.



బాధితుడితో మరో 22 వేలు ఒప్పందం కుదుర్చుకున్న ఎస్సై పరుశురాం సోమవారం 22వేల రూపాయలు శామీర్ పేట్ పోలీస్ స్టేషన్ లోని చెత్త బుట్టలో 22వేలు వేసి వెళ్ళిపోవాలని ఎస్ఐ ఫిర్యాదు దారుడుకి సూచించినట్లు డిఎస్పీ శ్రీధర్ తెలిపారు. ఎస్ఐ పరుశురాం ఆదేశాల మేరకు బాధితుడు చెత్త బుట్టలో డబ్బులు వేసి వెళ్ళిపోగా ఏసీబీ సిటీ రేంజ్ యూనిట్ 2 అధికారులు రెడ్ హ్యాండెడ్ గా ఎస్ఐ పరశురామ్ ను పట్టుకున్నామనీ తెలిపారు. దీంతో ఎస్ఐ పరశురామ్ పై కేసు నమోదు చేసి ప్రత్యేక న్యాయ మూర్తి ఎదుట హాజరు పరిచామన్నారు. ప్రభుత్వ ఉద్యోగులు ఎవరైనా లంచం అడిగితే 1064 టోల్ ఫ్రీ నంబర్ ద్వారా లేదా వాట్స్ అప్ నంబర్ 9440446106 సమాచారం అందించాలని ఏసీబీ అధికారులు సూచించారు.

# విద్యార్థులు భవిష్యత్తు లక్ష్యాలతో ముందుకు సాగాలి....




**సికింద్రాబాద్.. కంటోన్మెంట్.. (ప్రజా జ్యోతి).28:** విద్యార్థి దశ నుండే విద్యార్థులు తమ భవిష్యత్ కార్యాచరణను రూపొందించుకొని ముందుకు సాగాలని సికింద్రాబాద్ విద్యాపీట్ అధినేత ఫిజికల్ ట్రైనర్ అఖిల్ పాండే పిలుపునిచ్చారు.బోయిన్ పల్లి ఇంపీరియల్ గార్డెన్ లో సోమవారం సుమారు 3500మంది విద్యార్థులతో ముఖాముఖి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు భవిష్యత్తు కార్యాచరణ ఏ విధంగా ఉండాలో ఆయన దిశా నిర్దేశం చేశారు.అదేవిధంగా విద్యాపీఠం అధినేత అలఖ్ సమావేశానికి హాజరైన విద్యార్థులు,తల్లిదండ్రులను ఉద్దేశించి మాట్లాడుతు విద్యలో కష్టపడి పనిచేయడం,స్థిరత్వం,కుటుంబ మద్దతు ప్రాముఖ్యతపై దృష్టి సారించి విద్యార్థులు తమ లక్ష్యాలకు కట్టుబడి ఉండాలని ఆయన సూచించారు.విజయమంటే తెలివైన వ్యక్తిగా ఉండటం కాదు కష్టతరమైనప్పుడు కూడా మీ ప్రయాణంలో నిబద్ధత కలిగి ఉండాలని,విద్యార్థి దశనుండే కష్టపడి పనిచేయడం,మీపై నమ్మకం మీ భవిష్యత్ కళలను సాధించడానికి కీలకమని అన్నారు.అదనంగా పోటీ పరీక్షలకు విద్యార్థులను బలోపేతం చేయడానికి రూపొందించబడిన ప్రత్యేక ఫౌండేషన్ కోర్సులు అధునాతన పరీక్ష తయారీ మోడల్స్,వ్యక్తిగతీకరించిన విద్య మద్దతు కార్యక్రమాలతో సహ విద్యాపీఠ ఆఫర్లను సునిశితంగా వివరించారు.2020లో అఖిల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆన్లైన్ ద్వారా విద్యార్థులకు విద్యను అందిస్తు నైపుణ్యమైన శిక్షణ అందిస్తున్నట్లు ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ విద్యపీట్ చైర్మన్ రాజు రెడ్డి,సిఈఓ మునీందర్,జనరల్ మేనేజర్ శివంగి గోగుల తదితరులు పాల్గొన్నారు.

# అమాయక ప్రజలపై ఉగ్రవాదుల దాడి బాధాకరం

**లక్ష్మాపూర్ మాజీ సర్పంచ్ సింగం ఆంజనేయులు**

**లక్ష్మాపూర్ గ్రామంలో దాడికి నిరసగా క్రొవ్వత్తుల ర్యాలీ**

**శామీర్ పేట్, ఏప్రిల్ 28,(ప్రజాజ్యోతి):** జమ్మూ కాశ్మీర్ పహాల్గంలో పర్యాటకుల మీద ఉగ్రవాదుల దాడి అమానుషమని మాజీ సర్పంచ్ సింగం ఆంజనేయులు అన్నారు. పెహల్గామ్ యాత్రికులపై ఉగ్రవాదుల దాడికి నిరసనగా సోమవారం మూడు చింతలపల్లి మండలం లక్ష్మాపూర్ గ్రామంలో యువకులు బండి రవీందర్, కటికెల కరుణాకర్ ఆధ్వర్యంలో గ్రామ ప్రధానకూడలి తెలుగుతల్లి విగ్రహం నుండి గాంధీ విగ్రహం వరకు కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. అంతకుముందు ఉగ్రవాదుల దాడిలో మృతి చెందిన 28మంది ఆత్మలకు శాంతి చేకూరాలని రెండు నిమిషాలు మౌనం పాటించారు. ఈ సందర్భంగా హిందుస్తాన్ జిందాబాద్ పాకిస్తాన్ ముర్దాబాద్ అంటూ నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ పారుపల్లి నాగరాజు, కాంగ్రెస్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ బండి జగన్నాధం, జర్నలిస్టు సింగం పవన్ కుమార్, నాయకులు చిత్తయ్య గౌడ్, సింగం నర్సింగ్ రావు, కొమ్ము లక్ష్మణ్, పరమేశ, శ్రీనివాసాచారి, జహంగీర్, రిపోర్టర్ భాను తదితరులు పాల్గొన్నారు.



# మృతుడు హెూంగార్డు కుటుంబానికి న్యాయం చేయాలి

**యాచారం, ఏప్రిల్ 28 (ప్రజాజ్యోతి):** హెూంగార్డు వెంకటేష్ మృతితో సోమవారం గుణగల్ ఎక్స్ రోడ్ వద్ద పోలీసులు, ఆందోళన కారుల మధ్య ఉద్రిక్త పరిస్థితి నెలకొంది. గునుగల్ గ్రామానికి చెందిన హెూమ్ గార్డు వెంకటేష్ మృతి పట్ల న్యాయం చేయాలని కోరుతూ సోమవారం వెంకటేష్ కుటుంబీకులు బంధువులు పెద్ద ఎత్తున నినాదాలు చేస్తూ రోడ్డుపై బైఠాయించి పెద్ద ఎత్తున నినాదాలు చేస్తూ ధర్నా ఆందోళనతో నిరసనకు పూనుకున్నారు. గునుగల్ లో డ్రైనేజీ విషయంలో సమస్య తలెత్తడంతో హెూం గార్డు వెంకటేష్ ను ఇరుగుపొరుగు వారు ప్రశాంత్ , పవన్.. ఇటుక పెల్లలతో బలంగా కొట్టగా స్పృహ కోల్పోయాడు. దీంతో వెంకటేష్ ను ఆయన భార్య స్వాతి ఇబ్రహీంపట్నం ప్రైవేటు ఆసుపత్రికి తరలిస్తుండగా పరిస్థితి విషమించడంతో మార్గ మధ్యలో వెంకటేష్ మృతి చెందారు. మృతుని కుటుంబానికి న్యాయం చేసే వరకు ఇక్కడి నుంచి ససేమిరా కదిలేది లేదని బంధువులు, కుటుంబీకులు భీష్మించుకుని దాదాపు రెండు గంటలపాటు అక్కడే ఆందోళనతో నిరసన కొనసాగించారు. మృతుని కుటుంబానికి న్యాయం చేయాలన్న డిమాండ్ చట్టబద్ధమైనదిగా పరిగణిస్తున్నామని



బంధువులు పేర్కొన్నారు. ఆందోళన పరిస్థితులు ఉద్రిక్తం కావడంతో ధర్నా స్థలానికి పోలీసులు భారీగా మోహరించి చుట్టుముట్టారు. ఆందోళన చేస్తున్న బంధువుల్ని పోలీసులు చెదరగొట్టారు. ధర్నా ఆందోళనకు పూనుకున్న పలువురిని పోలీసులు అరెస్టు చేశారు. హెూమ్ గార్డ్ వెంకటేష్ కుటుంబానికి న్యాయం చేసేలా చర్యలు తీసుకుంటామని పోలీసులు పేర్కొన్నారు. కాగా ఆందోళన క్రమంలో సాగర్ ప్రధాన రహదారిపై దాదాపు రెండు గంటలపాటు వాహనాల రాకపోకలు స్తంభించి ట్రాఫిక్ కు అంతరాయం కలిగింది. పోలీసుల చొరవతో ట్రాఫిక్కు అంతరాయం కలగకుండా చర్యలు తీసుకున్నారు.



## ఘనంగా జగద్గురు శ్రీశ్రీశ్రీ ఆదిశంకర చార్య జయంతి మహెూత్సవములు

**ఎల్బీనగర్ ప్రజా జ్యోతి ప్రతినిధి:** జగద్గురు శ్రీశ్రీశ్రీ ఆది శంకరాచార్య జయంతి మహెూత్సవాలు శ్రీశ్రీశ్రీ జగద్గురు ఆదిశంకర చార్య భక్త సమాజం,తత్వం చారిటబుల్ ట్రస్ట్ సంయుక్త ఆధ్వర్యంలో సోమవారం సువర్ణ భారతి, గోశాల బైరమాలగూడ, ఎల్బీనగర్, భాగ్యనగర్. నందు ఘనంగా నిర్వహించారు. సోమవారం మొదలుకొని 11 రోజులు జరుగు ఈ మహెూత్సవంలో మొదటగా ఉదయం సహస్రావర్తన అధర్వశీర్ష హెూమము, రుద్ర హెూమం. సాయంత్రం లలిత సహస్రనామ స్తోత్రం, గురు గీత, సౌందర్యలహరితో కొన్ని స్తోత్రాలు దక్షిణామూర్తి స్తోత్రం నిర్వహించబడ్డాయి. సాయంత్రం జరిగిన ప్రవచనాల కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బ్రహ్మశ్రీ మైలవరపు శ్రీనివాసమూర్తి పాల్గొని మాట్లాడారు

## ఫార్మా రైతులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలి

**సిపిఎం జిల్లా కార్యదర్శి పగడాల యాదయ్య**

**మే 1వ వారంలో ఫార్మాసిటీపై ప్రణాళిక రూపొందిస్తాం**

**అర్హులైన వారందరికీ ఇండ్లు ఇండ్ల స్థలాలు ఇవ్వాలి**

**రైతులందరినీ సమీకరించి ఉద్యమాన్ని ఉద్రిక్తం చేస్తాం**

**గ్రామాల్లో మౌలిక వసతుల సమస్యల్ని పరిష్కరించాలి**

**యాచారం, ఏప్రిల్ 28 (ప్రజాజ్యోతి):** గత ఎన్నికల్లో ఫార్మా రైతులకు ఇచ్చిన హామీలన్నీ విస్మరించవద్దని ఇచ్చిన హామీలు అమలు చేసే దిశగా ప్రభుత్వం చర్యలు చేపట్టాలని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి పగడాల యాదయ్య అన్నారు. మండల కేంద్రంలో సోమవారం సిపిఎం పార్టీ మండల కమిటీ సమావేశం నిర్వహించారు. సమావేశంలో యాదయ్య పాల్గొని మాట్లాడారు. ప్రభుత్వం అర్హులైన వారందరికీ ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తామని చెప్పినా ఇప్పటికీ ఏ ఒక్క లబ్ధిదారునికి ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వలేదని నియోజకవర్గానికి 2500 ఇందిరమ్మ ఇళ్ళు మంజూరు చేస్తామని చెబుతూనే గ్రామాల్లో అధికారులు పర్యటిస్తూ ఐదు నుంచి పదిమంది లబ్ధిదారుల పేర్లతో హడావుడి చేస్తున్నారే తప్ప ఇప్పటివరకు ఇందిరమ్మ ఇండ్ల లబ్ధి చేకూర్చలేదని ప్రభుత్వంపై మండిపడ్డారు. గ్రామాలలో ఆ పరిష్కృతంగా ఉన్న రైతుల భూ సమస్యలు వెంటనే పరిష్కరించాలని కోరారు. గ్రామాల్లో మౌలిక వసతుల సమస్యలతో ప్రజలందరు ఇబ్బందులు పడుతున్నారని వాటన్నిటిని పరిష్కరించాలన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం, అధికారులు, అర్హులైన వారందరికీ ఇండ్లు, స్థలాలు ఇవ్వాలని కోరారు. మే మొదటి వారంలో ఫార్మాసిటీ పై ప్రణాళిక రూపొందించి పెద్ద ఎత్తున రైతులందరినీ సమీకరించి ఉద్యమాన్ని ఉద్రిక్తం చేస్తామన్నారు. ఫార్మా రైతులకు 500 గజాల ఇంటి స్థలం ఇచ్చి ఒక ఉద్యోగం ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో మండల కార్యదర్శి ఆల్లంపల్లి నరసింహ, మండల కార్యదర్శి వర్గ సభ్యులు పి.బ్రహ్మయ్య, ఏ జంగయ్య, ఎస్ చందు పెద్దయ్య, ఎంజె. వెంకటయ్య, ఎం.లాజర్, విష్ణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.





## బిఆర్ఎస్ పార్టీ రజతోత్సవ సభ దిగ్విజయం

**బషీరాబాద్ ఏప్రిల్ 28 ప్రజాజ్యోతి::** తాండూర్ నియోజకవర్గం మరియు బషీరాబాద్ మండల్ నుండి వేలాదిగా తరలివచ్చి బీఆర్ఎస్ పార్టీ రజతోత్సవ సభను విజయవంతం చేసిన నాయకులకు పార్టీ శ్రేణులకు ప్రజలకు అభిమానులకు హృదయపూర్వక ధన్యవాదాలు బషీరాబాద్ మండల్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు నర్సిరెడ్డి (రాజు పటేల్) అన్నారు. సోమవారం రోజు బషీరాబాద్ మండల కేంద్రంలో మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ రవీంద్ర సింగ్ నివాస మందు విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ తెలంగాణ చరిత్రలో నిలిచిపోయిన ఈ భారీ సభను విజయవంతం చేయడంలో భాగస్వాములైన తాండూరు నియోజకవర్గ మరియు బషీరాబాద్ మండల ప్రతినిధులకు కార్యకర్తలకు అభిమానులకు గులాబీ శ్రేణులకు ప్రతి ఒక్కరికి పేరుపేరునా కృతజ్ఞతలు తెలియజేశారు. ఈకార్యక్రమంలో నాగేంద్రయ్య మాజీ ఎంపీటీసీ, రవీందర్ సింగ్ మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్, జయమ్మ నర్సింలు మాజీ సర్పంచ్, సునీల్ ప్రసాద్ బీఆర్ఎస్ పార్టీ బషీరాబాద్ టౌన్ అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

## కోడంగల్ బార్ లైసెన్స్ కోసం నేడు లక్కీడ్రా

**- జిల్లా ఎక్సైజ్ సూపరింటెండెంట్ విజయభాస్కర్**

**వికారాబాద్ ప్రతినిధి, ఏప్రిల్ 28(ప్రజా జ్యోతి):** నేడు ఉదయం కొడంగల్ మున్సిపాలిటీ పరిధిలోని 01 బార్ లైసెన్స్ జారీ కోసం వికారాబాద్ జిల్లా కలెక్టరేట్ కార్యాలయం సమావేశం హాలులో లక్కీ డ్రా నిర్వహించడం జరుగుతుందని ఎక్సైజ్ సూపరింటెండెంట్ విజయ భాస్కర్ తెలిపారు. మంగళవారం తేదీ: 29-04-2025 న వికారాబాద్ జిల్లా కలెక్టరేట్ లో ఉదయం 11.00 గం లకు జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ ఆధ్వర్యములో కలెక్టరేట్ లోనీ సమావేశ హాలు లో డ్రా తీయబడునని తెలిపారు. ఈ బార్ లైసెన్స్ కోసం ధరఖాస్తు చేసుకున్న ధరఖాస్తు దారులు లేదా వారి నుండి పవర్ ఆఫ్ అటార్నీ పొందిన వ్యక్తులు తప్పనిసరిగ్గా సమయము 10.00 గం లకు ఎంట్రీ పాస్ తో హాజరు కావాల్సిందిగా సూచించారు.



# ప్రజలకు మెరుగైన వైద్యం అందించాలి

**అధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్**

**వికారాబాద్ ప్రతినిధి, ఏప్రిల్ 28(ప్రజా జ్యోతి):** ప్రజలకు మెరుగైన వైద్యాన్ని అందించాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ వైద్య అధికారులను ఆదేశించారు. సోమవారం పెద్దేముల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రమును అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్ ల తో కలిసి జిల్లా కలెక్టర్ ఆకస్మిక తనిఖీ చేసి సిబ్బంది వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆస్పత్రిలోని ఇన్ పేషెంట్, లాబరేటరీ, మందుల నిల్వ గదితో పాటు ఔట్ పేషెంట్, ఏఎంసీ తదితర రిజిస్టర్ ల ను కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా భవన పరిసరాలను పరిశీలించిన కలెక్టర్ మరమ్మతులు పనులను త్వరితగతిన చేపట్టాలని అదేవిధంగా ఆసుపత్రి, పరిసర ప్రాంతాలు పరిశుభ్రంగా ఉండేలా చూసుకోవాలని అధికారులకు సూచించారు. ఆసుపత్రిలో అవసరాలకు అనుగుణంగా లైట్లు, ఫ్యాన్లు సమకూర్చాలని కలెక్టర్ తెలిపారు. ఆసుపత్రిలో నిర్వహిస్తున్న వివిధ పరీక్షలు, గర్భిణీలకు అందిస్తున్న వైద్య సేవలు, ప్రసవాల వివరాలపై



ఆయన ఆరా తీశారు. ఆసుపత్రిలో అవసరమైన మందులను అందుబాటులో ఉంచుకోవాలని, ఏవైనా మందుల లోటు ఉంటే తన దృష్టికి తీసుకు వచ్చినట్లయితే అవసరమైన మందులను సరఫరా చేయిస్తానని కలెక్టర్ తెలిపారు. అనంతరం పెద్దేముల్ బి సి బాలుర వసతి గృహాన్ని పరిశీలించి సంబంధిత అధికారులకు పలు సూచనలు చేశారు. కలెక్టర్ ఆకస్మిక పర్యటనలో తహసీల్దార్ వెంకటేష్, డిప్యూటీ తహసీల్దార్ శ్రీనివాస్, డాక్టర్ శ్వేత., ఎంపిడిఓ ల తో పాటు ఇతర వైద్య సిబ్బంది తదితరులు ఉన్నారు.

# అనారోగ్యం కారణంగా వ్యక్తి ఆత్మహత్య

**-వివరాలు వెల్లడించిన ఎస్సై విఠల్ రెడ్డి**



**తాండూర్ ఏప్రిల్ 28 ప్రజా జ్యోతి :** తాండూర్ మండలం అయినెల్లి గ్రామానికి చెందిన పెద్దింటి సందీప్ కుమార్ అనే వ్యక్తి నాలుక క్యాన్సర్ తో బాధపడుతూ ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్న సంఘటన కరన్ కోట్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. ఎస్సై విఠల్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం మృతుడు సందీప్ కుమార్ కు నాలుక క్యాన్సర్ వ్యాధి రావడంతో హైదరాబాద్ లోని ఓ ఆసుపత్రి లో ఆపరేషన్ చేయించుకున్నాడని చెప్పారు. అప్పటినుండి తన కుటుంబానికి ఆర్థిక సమస్యలు ఎక్కువైనాయని ఇట్టి విషయంలో మృతుడు సందీప్ కుమార్ ప్రతిరోజు బాధపడేవాడని మృతుడి భార్య తులసి వివరించినట్లు చెప్పారు. అనారోగ్యంతో బాధపడుతూ కుటుంబాన్ని పోషించలేనని మనస్థాపనతో ఆదివారం సాయంత్రం 6:30 గంటల సమయంలో ఆటో నడపటానికి కిరాయికి వెళ్తున్నానని భార్య తులసితో చెప్పి అయినెల్లి గ్రామంలోని పాత ఇంటికి వెళ్లి రాత్రి సమయంలో ఇంట్లోని దూలానికి చీరతో ఉరి వేసుకొని ఆత్మహత్యకు పాల్పడినట్లు వెల్లడించారు. తన భర్తకున్న ఆర్థిక ఇబ్బందుల వలననే ఉరి వేసుకొని చనిపోయినాడని తన భర్త మరణం పై ఎలాంటి అనుమానం లేదని పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదుల పేర్కొన్నట్లు ఎస్సై వివరించారు.

# మహిళల భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలి

**- జిల్లా ఎస్పీ నారాయణరెడ్డి**

**వికారాబాద్ ప్రతినిధి, ఏప్రిల్ 28 (ప్రజా జ్యోతి):** మహిళల భద్రతకు అత్యంత ప్రాధాన్యతను ఇవ్వాలని వికారాబాద్ జిల్లా ఎస్పీ కే నారాయణరెడ్డి పోలీసు అధికారులను ఆదేశించారు. సోమవారం వికారాబాద్ జిల్లా కేంద్రంలోని మహిళా పోలీస్ స్టేషన్ ను అవకస్మికంగా సందర్శించారు. స్టేషన్‌లో ఉన్న రికార్డులను పరిశీలించి, నిర్వహణలో మెరుగుదల కోసం అవసరమైన సూచనలు అందించారు. పోలీస్ స్టేషన్‌కు వచ్చిన ఫిర్యాదుదారులతో ప్రత్యక్షంగా మాట్లాడి, వారి సమస్యలను గమనించి, వేగవంతమైన పరిష్కారం అందించాలంటూ సంబంధిత అధికారులను ఆదేశించారు. మహిళల భద్రత ప్రభుత్వానికి అత్యంత ప్రాధాన్యమని, ఉమెన్ పోలీస్ స్టేషన్ ను సమర్థవంతంగా నిర్వహించాలని, ఫిర్యాదులపై త్వరితగతిన స్పందించి బాధితులకు న్యాయం కల్పించడం పోలీస్ శాఖ ప్రధాన లక్ష్యమని ఆయన పేర్కొన్నారు.అనంతరం ఎస్పీ స్టేషన్ సిబ్బందితో సమావేశమై, డ్యూటీ నిర్వహణలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, చేయకూడని పనుల గురించి వివరించారు. ప్రజలతో స్నేహం గా వ్యవహరించి, మహిళల సంబంధిత సమస్యల పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. ప్రతి ఫిర్యాదును సకాలంలో విచారించి, నిబంధనల ప్రకారం చట్టబద్ధమైన చర్యలు తీసుకోవాలని సూచిస్తూ, విధి నిర్వహణలో క్రమశిక్షణ, సమయపాలన ఖచ్చితంగా పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమం లో ఉమెన్ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ శివ చంద్ర, డబ్ల్యూ ఎస్ ఐ రాణి, స్రవంతి, సిబ్బంది పాల్గొన్నారు.



# ఘనంగా మార్కండేయ స్వామి విగ్రహాల ఊరేగింపు మహిళల కోలాటం

**ఇంటింటికి మంగళహారతులుదకన్నుల పండుగ ఉత్సవాలు**

**రాయపోల్ఏప్రిల్ 28.** రాయపోల్ మండల కేంద్రంలో పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో జరుగుతున్న శ్రీ భక్త మార్కండేయ స్వామి ఉత్సవాలు సోమవారం వైభవంగా కొనసాగాయి. ఇందులో భాగంగానే మాకండేయ స్వామి ఆలయం నుంచి విగ్రహాల ఊరేగింపు గ్రామ పురవీధుల్లో ఊరేగింపు నిర్వహించారు. అంతకుముందు పురోహితులు ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం విగ్రహాల ఊరేగింపు ముందుకు కొనసాగింది. భారీ సంఖ్యలో మహిళల కోలాటం. యువకుల భక్తి ప్రావస్యం. ఇంటింటికి మంగళ హారతులు ఇవ్వడంతో విగ్రహాల ఊరేగింపు కనుల పండువగా కొనసాగింది. ఉదయం ఆలయం నుంచి విగ్రహాలను ప్రత్యేక వాహనంలో ఊరేగింపు ను ప్రారంభించారు. గ్రామ పురవీధుల్లో ప్రతి ఇంటి నుంచి మంగళ హారతి ఇచ్చి మొక్కులు చెల్లించుకున్నారు. గ్రామ పద్మశాలి సంఘం కులస్తులు కూడా ఇంటింటా మంగళారతులు అందించి ముక్కులు చెల్లించుకోవడంతో శ్రీ భక్త మార్కండేయ విగ్రహాల ఊరేగింపు గ్రామస్తులు. భక్తులు. పద్మశాలి సంఘం సభ్యులు ముందుకు సాగుతూ ఊరేగింపు కొనసాగింది. మార్కండేయ స్వామి ఉత్సవాల్లో మొదటిరోజు ఆలయం నుంచి గ్రామ పురవీధుల్లో భక్తుల దర్శన భాగ్యం కోసం స్వామివారి మొక్కులు చెల్లించుకోవడానికి చెల్లించుకోవడానికి ఆలయ కమిటీ నిర్వాహకులు ఏర్పాటు చేశారు. మంగళవారం. బుధవారం. ప్రతిష్ఠ ఉత్సవాలు కొనసాగనున్నాయి.



కాగా మార్కండేయ స్వామి ప్రతిష్ఠ ఉత్సవాలకు హాజరవుతున్న భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఆలయ కమిటీ నిర్వాహకులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. కాగా బుధవారం భక్త మార్కండేయ విగ్రహ ప్రతిష్ఠ ఉండడంతో గ్రామ పద్మశాలి సంఘం కుటుంబ సభ్యులు. వారి బంధువులు. భక్తులు ఇప్పటికే గ్రామానికి చేరుకోవడంతో రాయపోల్ మండల కేంద్రం ఆధ్యాత్మిక శోభను సంతరించుకుంది.

# ప్రైవేట్ పాఠశాలల యాజమాన్య సంఘం అధ్యక్షునిగా చేవెళ్ల చంద్రశేఖర్

**వికారాబాద్ ప్రతినిధి, ఏప్రిల్ 28(ప్రజా జ్యోతి):** వికారాబాద్ ప్రైవేట్ పాఠశాలల యాజమాన్య సంఘం (ట్రస్మా) నూతన కార్యవర్గం సోమవారం వికారాబాద్ పట్టణంలోని వైష్ణవి హైస్కూల్లో నిర్వహించిన సాధారణ సమావేశంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతన అధ్యక్షుడిగా చేవెళ్ల చంద్రశేఖర్, ప్రధాన కార్యదర్శిగా ప్రవీణ్ కుమార్ కోశాధికారిగా సి.సుధీర్ ఉపాధ్యక్షులుగా మద్దూర్ పాషా, సంయుక్త కార్యదర్శిగా యాదయ్య, ఎన్నికయ్యారు. నూతన అధ్యక్షుడు చంద్ర శేఖర్ మాట్లాడుతూ ప్రైవేట్ పాఠశాలల సమస్యలను పరిష్కారానికి 24 గంటలు పని చేస్తానని తెలిపారు అదే విధంగా పాఠశాలలో ఎవరికైనా ఏదైనా సమస్య ఉంటే సంఘం దృష్టికి తీసుకురావాలని అందరం సమిష్టిగా పోరాడి సాధించుకోవాలని ఆయన అన్నారు ప్రధాన కార్యదర్శి ప్రవీణ్ మాట్లాడుతూ తన మీద నమ్మకంతో ఈ బాధ్యతను అప్పగించినందుకు శాయశక్తు లా పాఠశాలలు సమస్యను తీర్చడానికి ప్రయత్నిస్తానని చెప్పారు. ఈ కార్యక్రమంలో ట్రస్మా రాష్ట్ర అధ్యక్షుడు ఎస్ ఎన్ రెడ్డి , రాష్ట్ర కోర్ కమిటీ మెంబర్ ఎం నాగయ్య , జిల్లా అధ్యక్షుడు వెంకట్ రెడ్డి , జిల్లా కోశాధికారి వి ప్రకాష్, జిల్లాముఖ్య సలహాదారు వేణుగోపాలరావు, వికారాబాద్ నియోజకవర్గ వివిధ పాఠశాలల కరస్పాండెంట్లు పాల్గొన్నారు.




# ప్రైవేట్ పాఠశాలల యాజమాన్య సంఘం అధ్యక్షునిగా చేవెళ్ల చంద్రశేఖర్

వికారాబాద్ ప్రతినిధి, ఏప్రిల్ 28(ప్రజా జ్యోతి): వికారాబాద్ ప్రైవేట్ పాఠశాలల యాజమాన్య సంఘం (ట్రస్మా) నూతన కార్యవర్గం సోమవారం వికారాబాద్ పట్టణంలోని వైష్ణవి హైస్కూల్లో నిర్వహించిన సాధారణ సమావేశంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతన అధ్యక్షుడిగా చేవెళ్ల చంద్రశేఖర్, ప్రధాన కార్యదర్శిగా ప్రవీణ్ కుమార్ కోశాధికారిగా సి.సుధీర్ ఉపాధ్యక్షులుగా మద్దూర్ పాషా, సంయుక్త కార్యదర్శిగా యాదయ్య, ఎన్నికయ్యారు. నూతన అధ్యక్షుడు చంద్ర శేఖర్ మాట్లాడుతూ ప్రైవేట్ పాఠశాలల సమస్యలను పరిష్కారానికి 24 గంటలు పని చేస్తానని తెలిపారు అదే విధంగా పాఠశాలలో ఎవరికైనా ఏదైనా సమస్య ఉంటే సంఘం దృష్టికి తీసుకురావాలని అందరం సమిష్టిగా పోరాడి సాధించుకోవాలని ఆయన అన్నారు ప్రధాన కార్యదర్శి ప్రవీణ్ మాట్లాడుతూ తన మీద నమ్మకంతో ఈ బాధ్యతను అప్పగించినందుకు శాయశక్తు లా పాఠశాలలు సమస్యను తీర్చడానికి ప్రయత్నిస్తానని చెప్పారు. ఈ కార్యక్రమంలో ట్రస్మా రాష్ట్ర అధ్యక్షుడు ఎస్ ఎన్ రెడ్డి , రాష్ట్ర కోర్ కమిటీ మెంబర్ ఎం నాగయ్య , జిల్లా అధ్యక్షుడు వెంకట్ రెడ్డి , జిల్లా కోశాధికారి వి ప్రకాష్, జిల్లాముఖ్య సలహాదారు వేణుగోపాలరావు, వికారాబాద్ నియోజకవర్గ వివిధ పాఠశాలల కరస్పాండెంట్లు పాల్గొన్నారు.






## మోమిన్పేట్ మండలం ఎన్కతలమరియు టేకులపల్లి

మోమిన్ పేట్ ఏప్రిల్ 28 (ప్రజా జ్యోతి): గ్రామాలలో జరిగిన బీరప్ప పూజ మరియు జాతర కార్యక్రమాలలో పాల్గొన్న వికారాబాద్ జిల్లా %దీ=ూ% పార్టీ అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే ఢిడాక్టర్ మెతుకు ఆనంద్ఈ కార్యక్రమంలో మోమిన్ పేట్ మండల %దీ=ూ% పార్టీ నాయకులు విష్ణువర్ధన్ రెడ్డి.శ్రీకాంత్ గౌడ్ బి ఆర్ఎస్ నాయకులు మరియు గ్రామస్తులు పాల్గొన్నారు. గ్రామ పెద్దలు చిన్నరు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు దేవుని ఆశీర్వాదం మా గ్రామాల పైన ఉండాలని వారు దేవుని కోరుకోవడం జరిగింది

### తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ పిసిసి మహేష్ కుమార్ గౌడ్ మర్యాదపూర్వకంగా కలిసిన వికారాబాద్ జిల్లా ఎస్సీ సెల్ ఉపాధ్యక్షుడు శంకరప్ప



బషీరాబాద్ ఏప్రిల్ 28 ప్రజా జ్యోతి : తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడును సోమవారం రోజు వికారాబాద్ జిల్లా ఎస్సీ సెల్ ఉపాధ్యక్షుడు శంకరప్ప మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. ఈ సందర్భంలో వికారాబాద్ జిల్లాకు సంబంధించిన పలు అభివృద్ధి, ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ నిధులు ,సంక్షేమ పథకాల, పలు రాజకీయాల విషయాల గురించి మాట్లాడుకోవడం జరిగిందని అన్నారు.

### నిన్న లింగంపల్లి గ్రామం నుండి టిఆర్ఎస్ రజతోత్సవ సభకు ఇందిరమ్మ కమిటీ మెంబర్ అయినటువంటి అమృత భర్త ప్రభాకర్ టిఆర్ఎస్ సభకు

నవపేట్ ఏప్రిల్ 28 ప్రజా : గ్రామం నుంచి కొంత మందిని తరలించి సభకు హాజరు కావడం జరిగింది వీరంతా కూడా స్థానిక ఎమ్మెల్యే యాదయ్య అనుచరులుగా పేర్కొంటున్నారు ఇటువంటి దొంగలకు పార్టీ మారి వచ్చిన ఎమ్మెల్యే గారు అవకాశం ఇస్తూ నిజాయితీ కాంగ్రెస్ కార్యకర్తలకు అన్యాయం చేస్తూ ద్రోహం చేస్తూ పార్టీకి చెడ్డపేరు తెస్తూ ఈ పార్టీలో కొనసాగుతున్నాడు.. దయచేసి కాంగ్రెస్ పార్టీ పెద్దలు యాదయ్య పనితీరును యాదయ్య పోకడలను గమనించి నిక్కార్సైన కాంగ్రెస్ కార్యకర్తలకు న్యాయం చేయగలరు... అలాగే కడిచెర్ల గ్రామంలో కూడా ధోరేటి ఆనందం భార్య వసంత ఇందిరమ్మ కమిటీలో మెంబర్గా ఉన్నారు వీర భర్త నిన్న టీఆర్ఎస్ సభకు గ్రామం నుంచి మనుషులను తరలించడం జరిగింది ఇటువంటి దొంగలు కాంగ్రెస్ పార్టీలో కొనసాగితే రేపు కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన పథకాలు నిజమైన లబ్ధిదారులకు అందకుండా దొంగల పాలయ్యే అవకాశం ఉంది కాబట్టి ఈ విషయాలన్నీ గమనించి కాంగ్రెస్ పెద్దలు కాలే యాదయ్యకు తగిన బుద్ధి చెప్పగలరు...

## ఇంటర్ సప్లిమెంటరీలో 100 శాతం ఉత్తీర్ణత సాధించేలా చర్యలు తీసుకోవాలి

**- జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి ఎన్.శంకర్**

వికారాబాద్ ప్రతినిధి, ఏప్రిల్ 28(ప్రజా జ్యోతి): ఇంటర్ సప్లిమెంటరీ పరీక్షల్లో ప్రతి విద్యార్థి పాస్ అయ్యేలా చర్యలు తీసుకోవాలని జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి ఎన్ శంకర్ అన్నారు. జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి కార్యాలయంలో నిర్వహించిన ప్రభుత్వ జూనియర్ కళాశాలల ప్రిన్సిపాళ్ల సమావేశంలో ఇంటర్ పబ్లిక్ పరీక్షల ఫలితాలను సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అడ్వాన్స్ సప్లి మెంటరీ పరీక్షలలో ప్రతి సబ్జెక్టులో 100 శాతం ఉత్తీర్ణత సాధించేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈనెల 30వ తేదీ లోపు అడ్వాన్స్ మెంటరీ పరీక్ష ఫీజు చెల్లించడానికి ప్రిన్సిపాళ్లు తగు చర్యలు తీసుకోవాలన్నారు. ఫెయిల్ అయిన విద్యార్థుల కు ఉపన్యాసకులు తగు మార్గదర్శనం చేయాలన్నారు. గత సంవత్సరంతో పోలిస్తే ఈ సంవత్సరం జిల్లాస్థాయి ఫలితాలు మెరుగుపడ్డాయన్నారు. మార్చి నెలలో పరీక్షలను విజయవంతంగా నిర్వహించిన సిబ్బందిని అభినందించారు. అడ్వాన్స్ సప్లిమెంటరీ పరీక్షల కోసం ఉపన్యాసకులు విద్యార్థులకు తగు మార్గదర్శనం చేసి ఉత్తమమైన ఫలితాలు సాధించాలన్నారు. అనంతరం కళాశాలల వారీగా ఫలితాలను సమీక్షించారు. కళాశాలల్లో అడ్మిషన్లు పెంచడానికి ప్రిన్సిపాళ్లు, ఉపన్యాసకులు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాళ్లు నరసింహారెడ్డి, బుచ్చిరెడ్డి, కుమార స్వామి,సురేశ్వర స్వామి, ఎస్. వెంకటేశ్వరరావు, నర్సిములు, తాండూర్ ఇంచార్జ్ ప్రిన్సిపాల్ మల్లి నాథప్ప ఉపన్యాసకులు రాములు, రఘు వీర్ దాస్, ఆఫీస్ సిబ్బంది వినోద్,



సలీమా బేగం, ఇందిరమ్మ తదితరులు పాల్గొన్నారు.

**పరీక్ష ఫీజు తేది పెంపు ఉండదు: ఇంటర్ అడ్వాన్స్**

సప్లిమెంటరీ పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులు ఈనెల 30వ తేదీ వరకు పరీక్ష ఫీజు ను సంబంధిత కళాశాలలో ఎలాంటి అపరాధ రుసుము లేకుండా చెల్లించ వచ్చునని జిల్లా ఇంటర్ విద్య నోడల్ అధికారి ఎన్. శంకర్ తెలిపారు. విద్యార్థులు వారి తల్లి దండ్రులు, సంబంధిత కళాశాలల ప్రిన్సిపాళ్ళు విద్యార్థులు పరీక్ష ఫీజు త్వరగా చెల్లించేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ నెల 30 తర్వాత ఫీజు చెల్లించడానికి ఫీజు తేది పెంపు ఉండదని ఆయన స్పష్టం చేశారు. దీనిని పరీక్షలు వ్రాసే విద్యార్థులు దృష్టిలో ఉంచు కొని ఫీజు చెల్లించాలన్నారు.

## కాంగ్రెస్ పార్టీపై కెసిఆర్ అనుచిత వ్యాఖ్యలు తగవు

**కెసిఆర్ వ్యాఖ్యలను ఉపసంహరించుకోవాలి**

**పట్టణ కాంగ్రెస్ ఆధ్వర్యంలో నిరసన**

**కాంగ్రెస్ అగ్రనేత సోనియాగాంధీ చిత్రపటానికి పాలాభిషేకం**

హుస్నాబాద్, ఏప్రిల్ 28 (ప్రజా జ్యోతి): బిఆర్ఎస్ రజతోత్సవ సభలో తెలంగాణకు మొదటి శత్రువు కాంగ్రెస్ పార్టీ అని కెసిఆర్ వ్యాఖ్యానించడం తగదని.. వెంటనే కెసిఆర్ అనుచిత వ్యాఖ్యలను ఉపసంహరించుకోవాలని పట్టణ కాంగ్రెస్ నాయకులు డిమాండ్ చేశారు. సోమవారం పట్టణంలోని స్థానిక అంబేద్కర్ చౌరస్తాలో కెసిఆర్ చేసిన వ్యాఖ్యలపై కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేసి, సోనియాగాంధీ చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. అనంతరం మాట్లాడుతూ కాంగ్రెస్ అగ్రనేత సోనియాగాంధీ లేకపోతే వందమంది కేసీఆర్ లు వచ్చిన ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పడేది కాదని అన్నారు. గతంలో అసెంబ్లీ సాక్షిగా తెలంగాణ ఏర్పాటు సోనియా గాంధీ తోనే సాధ్యమైందని తెలిపారని అన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం గౌరవెల్లి ప్రాజెక్టు ను పూర్తి చేయకుండా కాలయాపన చేశారని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డాక మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రత్యేక చొరవతో ప్రాజెక్టు పూర్తికి 430 కోట్లు కేటాయించి విడుదల చేయడం జరిగిందని గుర్తు చేశారు.



కాలువలో నిర్మాణంకు భూమి సేకరణ పనులు కొనసాగుతున్నాయని వెల్లడించారు. తెలంగాణ అభివృద్ధి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యం అని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థల చైర్మన్ కేడం లింగమూర్తి, సింగిల్ విండో చైర్మన్ బొలిశెట్టి శివయ్య, వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బంక చందు, సభ్యులు బిక్య నాయక్, మడప యాదవ రెడ్డి, బాలయ్య, మాజీ కౌన్సిలర్లు చిత్తారి పద్మ రవీందర్, వల్లపు రాజు, పున్న లావణ్య సది, కోమటి సత్యనారాయణ, నాయకులు ఎండి హసన్, మైదంశెట్టి వీరన్న, గుర్రాల లింగారెడ్డి, మార్క అనిల్ కుమార్ గౌడ్, దండి లక్ష్మి, కమలవ్వ, పట్టణ కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## కన్నోజు రాంచంద్రం మరణం ప్రజలకు తీరని లోటు

**మాజీ మున్సిపల్ చైర్మన్ సుద్దల చంద్రయ్య**

హుస్నాబాద్, ఏప్రిల్ 28 (ప్రజా జ్యోతి): హుస్నాబాద్ మండల మాజీ జడ్పీటిసి, సీనియర్ న్యాయవాది కన్నోజు రామచంద్రం ఆకస్మిక మరణం హుస్నాబాద్ ప్రాంత ప్రజలకు తీరని లోటు అని హుస్నాబాద్ మున్సిపల్ మాజీ చైర్మన్ సుద్దాల చంద్రయ్య అన్నారు. సోమవారం కరీంనగర్ లో మృతుడి కుటుంబాన్ని పరామర్శించారు. అనంతరం మాట్లాడుతూ హుస్నాబాద్ ప్రాంతంలో సీనియర్ న్యాయవాదిగా అనేక మందికి పేదలకు సహాయం అందించారన్నారు. తెలంగాణ ఉద్యమంలో చురుకైన పాత్ర పోషించి 2021 సంవత్సరంలో హుస్నాబాద్ మండల టిఆర్ఎస్ పార్టీ జడ్పీటీసీగా ఎన్నికల్లో గెలుపొంది మండల పేద ప్రజలకు అందుబాటులో ఉండి సేవలు అందించి అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేశారని తెలిపారు. కన్నోజు రామచంద్రం చిన్న వయసులోనే మరణించడం బాధకరం అన్నారు. వారి కుటుంబానికి బిఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందని అన్నారు. పార్టీ నియోజకవర్గ అధికార ప్రతినిధి అయిలేని మల్లికార్జున రెడ్డి మాట్లాడుతూ కన్నోజు రాంచంద్రం ప్రజల కోరిక మేరకు రాజకీయల లోకి వచ్చి నిజాయితీగా పని చేసిన చరిత్ర హుస్నాబాద్ లో మంచి పేరు సంపాదించుకున్నారని, వారి సేవలు ఈ ప్రాంతంలో ఎప్పటికి మరచిపోలేరన్నారు. పరామర్శించిన వారిలో బిఆర్ఎస్ సీనియర్ నాయకులు అయిలేని గాల్ రెడ్డి, పాకాల శ్యామ్ సుందర్ గౌడ్, మేకల వికాస్ యాదవ్, గోపగోని అరవింద్ గౌడ్ ఉన్నారు.



# రైతులకు గన్నీ గోస! కొనుగోలు కేంద్రాల్లో అరకొరగా బ్యాగులు.



**నర్వ ఏప్రిల్ 28 ప్రజా జ్యోతి :** నర్వ మండల కేంద్రం తో పాటు మండల పరిధిలోని ఆయా గ్రామాల్లో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలకు గన్నీ బ్యాగుల కొరత ఏర్పడింది.దీంతో కొనుగోలు కేం ద్రాలకు ధాన్యం తీసుకొచ్చిన వారికి పడిగాపులు తప్పడం లేదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.నర్వ మండలంలో పీఏసీసీఎస్ ఆధ్వర్యంలో 5 కొనుగోలు కేంద్రాలను రాయికోడు,పెద్ద కడుమూర్,చిత్తనూరు, కన్మనూరు,నర్వ గ్రామాల్లో 5 కొనుగోలు కేంద్రాల తోపాటు ఐకెపి ఆధ్వర్యంలో కల్వల గ్రామంలో ఏర్పాటు చేసిన దాంతో మొత్తము 6 కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేశారు.వీటి పరిధిలో రైతులు పంటలు కోసి దాదాపు 10 రోజులు గడిచినా రైతులకు టొకెన్లు ఇచ్చి గన్నీ బ్యాగులు ఇవ్వకపోవడంతో ప్రతి రోజూ వాటి కోసం ఏఈవోల చుట్టూ తిరగాల్సిన పరిస్థితి ఏర్పడింది. నర్వ మండలంలో ఇప్పటి వర కు కేవలం 40 శాతం గన్నీ బ్యాగులు మాత్ర మే అందించారని,ఇంకా 60 శాతం అందించాల్సిన అవసరం ఉందని ఆయా గ్రామాల రైతులు చెబుతున్నారు.ప్రస్తుతం అకాల వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో పంటలు కాపాడు కోవడం కూడా కష్టంగా మారిందని రైతులు వాపోతున్నారు.నర్వ పీఏసీఎస్కు దాదాపు వంద మంది రైతులు గన్నీ బ్యాగుల కోసం వెళ్లగా అందులో సగం మందికి కూడా గన్నీ బ్యాగులు ఇవ్వలేదు. సంచులు వచ్చినప్పుడు కూడ రాజకీయ పలుకుబడి ఉన్న బడా నాయకులకు,వారి అనుచరులకు ముందస్తు సమాచారం ఇచ్చి వచ్చిన వెంటనే వారికి ఇస్తున్నారని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.అందులోనూ చాలా వరకు పాతవి,చినిగిపోయిన బ్యాగులే ఎక్కువగా ఉన్నాయని రైతులు అసహనం వ్యక్తం చేస్తున్నారు.దనర్వ మండలానికి దాదాపు 5 లక్షల బస్తాలు అవసరం ఉన్నాయని అధికారులు అంచనా వేశారు.ఇది ఇలా ఉండగా అధికారులు కొనుగోలు కేంద్రం ప్రారంభం సమయంలో 80 వేల బస్తాలు,మధ్యలో 1లక్ష 30వేల బస్తాలు అందించి చేతులు దులిపేసుకున్నారు.ఇంకా నర్వకు దాదాపుగా రెండు లక్షల 40 వేల బస్తాలు రావాల్సి ఉన్నది.వారం రోజులుగా రాయికోడు,కన్మనూర్,నర్వ, చిత్తనూర్ కేంద్రాల్లో గన్నీ బ్యాగులు లేక రైతులు ధాన్యం రాశు లను కుప్పలుగా పోసుకొని ఎదురు చూస్తున్నారు. చేసేది లేక శు క్రవారం నర్వ లో రైతులు ఆందోళన వ్యక్తం చేసినట్లు సమాచారం.కల్వాల్ ఐకేపీ కేంద్రం నిర్వాహకులు కూడ గత వారం రోజుల నుండి అధికారులకు వివరించినా స్పందన లేదని చెపుతున్నట్లు సమాచారం.నర్వ మండలం లోనే ఇలాంటి పరిస్థితి ఉంటే ఇక మారుమూల ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లో ఎలాంటి పరిస్థితి ఉందో అర్థం చేసుకోవచ్చు.గతంలో కేసీఆర్ హయాంలో కొనుగోలు కేంద్రాలకు గన్నీ బ్యాగులు కొరత లేకుండా పంపించి రైతులను ఇబ్బందుల పాలు చేయకుండా ఆదుకున్నారని,కాంగ్రెస్ వచ్చిన తర్వాత రైతులకు అన్ని కష్టాలే వచ్చాయని పలువురు రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఇప్పటికైనా ప్రభుత్వం,దఅధికారులు ఇబ్బందులు లేకుండా కొనుగోలు కేంద్రాలకు గన్నీ బ్యాగులను పంపించి వీలైనంత త్వరగా ధాన్యం కొనుగోళ్లు చేపట్టడం తోపాటు ట్రాన్స్పోర్ట్ సౌకర్యాన్ని కల్పిస్తూ మిల్లర్లకు తరలించాలని రైతులు కోరుతున్నారు. మండల పరిధిలోని 5 కొనుగోలు కేంద్రాల లోని రైతులకు ఇప్పటివరకు రెండు లక్షల పదివేల బస్తాలు పంపిణీ చేయడం జరిగింది.ఇంకా దాదాపుగా రెండు లక్షల 40 వేల బస్తాలు అవసరం ఉన్నది.రెండు రోజుల్లో మరో 20 వేల బస్తాలు వస్తాయి పంపిణీ చేస్తాం.రైతులు ఎవరు కూడా ఇబ్బంది పడవద్దు.



## ఉత్సవాలకు ముస్తాబావుతున్న రేగోడ్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి శరబాంక లింగమయ్య గార్ల

**మరంజ ప్రజా జ్యోతి రేగోడ్:** తెలంగాణలోని ప్రతిష్టాత్మక ఏకైక శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి శరబంక లింగమయ్య గార్ల జాతర ఉత్సవాలు నేటితో ప్రారంభం కానున్నాయి జాతరలో భాగంగా నేటి నుంచి పోచమ్మ బోనాలు దుర్గమ్మ భూ లక్ష్మమ్మ దొర దొరసాని పోలేరమ్మ బోనాలు యజ్ఞ యాగాదులు హెూమాలు 3 తేదీన శిఖరం ధ్వజ స్థాపన సుబ్రహ్మణ్యేశ్వర స్వామి, కాలభైరవ స్వామి గార్ల ప్రతిష్టాపన కార్యక్రమాలు ఆరవ తేదీన ఫలహార బండ్లు ఏడవ తేదీన మహా నైవేద్యం ఉంటుందని ఆలయ నిర్వాహకులు, గ్రామ పెద్దలు తెలిపారు. ఈ కార్యక్రమానికి పెద్ద ఎత్తున భక్తులందరూ పాల్గొని జాతరను విజయవంతం చేయవలసిందిగా కమిటీ సభ్యులు గ్రామస్తులు తెలిపారు

## అభివృద్ధి పనులపై స్పష్టత ఇవ్వని ఏఈ మేఘనాథ్ గౌడ్

**అలంపూర్, ఏప్రిల్ 28(ప్రజా జ్యోతి) :** జోగులాంబ గద్వాల జిల్లా అల్లంపూర్ మున్సిపల్ పరిధిలో జరుగుతున్న అభివృద్ధి పనులపై ఏఈ మేఘనాథ్ గౌడ్ వివరాలు తెలపడం లేదని స్థానిక ప్రజలు చర్చించుకుంటున్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత గతంలో చేపట్టిన అభివృద్ధి పనులు నిలిపివేయాలని ఆదేశాలు వచ్చినట్లు ఏఈ చెప్పడం జరిగింది. ప్రస్తుతం పట్టణంలో డబుల్ రోడ్డు సెంట్రల్ లైటింగ్ విత్ డివైడర్ పెండింగ్ పనులు మళ్లీ ప్రారంభించారు.రూ3.50 కోట్ల రూపాయలతో చేపట్టిన ఈ పనులకు బడ్జెట్ పెరిగిందా? అదే బడ్జెట్ కేటాయించారా చెప్పడం లేదు. ఈ రోడ్డు పనికి గతంలో ఎంత బిల్లులు చేశారు? ఎంత శాతం పనులు పూర్తయ్యాయి వంటి వివరాలు తెలపడం లేదు. అలాగే టియుఎఫ్ఐడిసి కింద పట్టణంలోని అంతర్గత సీసీ రోడ్ల నిర్మాణానికి గత ప్రభుత్వం ఐదు కోట్ల రూపాయలు కేటాయించింది. సిసి రోడ్ల నిర్మాణం ఎంతవరకు పూర్తి చేశారు, బిల్లులు ఎంతవరకు చెల్లించారు అన్న వివరాలపై స్పష్టత లేదు.సీసీ రోడ్ల నిర్మాణం పెండింగ్ లోనే ఉన్నాయి. ప్రస్తుతమున్న మున్సిపల్ కార్యాలయం పక్కన రెండు కోట్ల రూపాయలతో ఇంటిగ్రేటెడ్ మార్కెట్ నిర్మాణం పనులు చేపట్టారు. పనులు అసంపూర్తిగానే ఉన్నాయి. కొత్త మున్సిపల్ కార్యాలయం నిర్మాణం కోసం రూ 1.50 కోట్ల కేటాయించినట్లు గత ప్రభుత్వం హయాంలో తెలిపారు. పనులు నేటికీ ప్రారంభం కాలేదని తెలుస్తోంది. గత ప్రభుత్వ హయాంలో కోట్ల రూపాయలు మున్సిపల్ అభివృద్ధి కోసం కేటాయించిన పనుల పురోగతి విషయంలో మున్సిపల్ శాఖ అధికారులు స్పష్టత ఇవ్వడం లేదనే విమర్శలు వినిపిస్తున్నాయి. పెండింగ్ పనులను పాత కాంట్రాక్టర్ల చేత చేయిస్తున్నారా? వేరే కాంట్రాక్టర్లకు ఇచ్చారా అనే విషయాలు గోప్యంగా ఉంచుతున్నారు. పలుమార్లు ఫోన్ చేసిన ఏఈ స్పందించడం లేదు.ఇప్పటికైనా అధికారులు అభివృద్ధి పనులపైన, నిధుల కేటాయింపు పైన, పెండింగ్ పనులపైన స్పష్టత ఇవ్వాలని ప్రజలు కోరుతున్నారు.





## తడిసిన వరి ధాన్యాన్ని ప్రభుత్వమే కొనుగోలు చేయాలి

### జనసేన పార్టీ మక్తల్ నియోజకవర్గం ఇన్చార్జి డాక్టర్ మణికంఠ గౌడ్

**మఖ్తల్ నియోజకవర్గ ప్రతినిధి,ఏప్రిల్ 28 (ప్రజా జ్యోతి):** మఖ్తల్ నియోజకవర్గంలోని వివిధ గ్రామాలలో ఆదివారం కురిసిన భారీ ఈదురు గాలులతో కూడిన వర్షానికి తడిసిన వరి ధాన్యాన్ని జనసేన పార్టీ మఖ్తల్ అసెంబ్లీ నియోజకవర్గం ఇన్చార్జి డాక్టర్ మణికంఠ గౌడ్ ఆధ్వర్యంలో జనసేన పార్టీ నాయకులు కల్లాల లోని వరి ధాన్యాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా డాక్టర్ మణికంఠ గౌడ్ మాట్లాడుతూ ప్రభుత్వం అకాల వర్షాలను దృష్టిలో ఉంచుకొని వరి ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలని రైతులకు ఇబ్బంది లేకుండా గన్ని బ్యాగులు సరఫరా చేయాలని రైతులను ఆదుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అదేవిధంగా అకాల వర్షాల కారణంగా తడిసిన ధాన్యాన్ని కూడా ప్రభుత్వమే కొనుగోలు చేయాలన్నారు. సరైన సమయానికి రైతులకు గన్ని బ్యాగులు ఇవ్వకుండా ఇబ్బందులు గురిచేస్తే జనసేన పార్టీ తరపున రైతుల పక్షాన రాస్తారో ధర్నా కార్యక్రమాలు చేస్తామని డాక్టర్ మణికంఠ గౌడ్ అన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు గౌడి బాల్ రెడ్డి, వివిధ గ్రామాల రైతులు తదితరులు పాల్గొన్నారు.

## మఖ్తల్ లో పోలీస్ జాగిలంతో ఆకస్మిక తనిఖీలు

**మఖ్తల్ నియోజకవర్గ ప్రతినిధి,ఏప్రిల్ 28 (ప్రజా జ్యోతి):** సోమవారం మఖ్తల్ పట్టణ కేంద్రంలో నార్కోటిక్స్ స్నైపర్ పోలీసు జాగిలంతో పలు ప్రదేశాలలో ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించడం జరిగిందని జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ తెలిపారు. గంజాయి మత్తు పదార్థాల నిర్మూలన గురించి, అక్రమ రవాణా జరగకుండా మక్తల్ పట్టణంలో పకడ్బందీగా తనిఖీలు నిర్వహించడం జరిగిందని తెలిపారు. ముఖ్యంగా కిరాణా షాపులలో, అనుమానంగా ఉన్న ప్రదేశాలలో, పన్ షాప్ లలో తనిఖీలు నిర్వహించడం జరిగిందని తెలిపారు. ప్రజలు, ఎవరైనా గంజాయి, డ్రగ్స్ వంటి మత్తు పదార్థాలు వినియోగిస్తున్న లేదా రవాణా చేసిన, సరఫరా చేసిన వెంటనే డయల్ 100 కు కాల్ చేసి పోలీసులకు సమాచారం ఇవ్వాలని ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచడం జరుతది అని ఎస్పీ తెలిపారు. ఈ కార్యక్రమంలో మక్తల్ పోలీసులు విష్ణు వర్ధన్, నార్కోటిక్స్ స్నైపర్ డాగ్ విక్కి, డాగ్ హ్యాండ్లర్ పరమేష్ పాల్గొన్నారు.

